RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :113 ‖ హైదరాబాద్ ‖ ఆదివారం,జూన్ 01, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



## గోశాలల ఏర్పాటుకు
# కమిటీ

- ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం రేవంత్
- నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలి
- గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలి
- కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు

**హైదరాబాద్**

రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా - మిగతా3లో



## కవిత వ్యవహారం.. అదంతా ఫ్యామిలీ డ్రామా

- కేంద్ర మంత్రి బండి సంజయ్
- తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోంది
- "భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది
- కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్

**హైదరాబాద్**

భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. "భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయి. వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు - మిగతా3లో

## దేశంలో కోవిడ్ కలకలం



- 3,395కు చేరిన యాక్టివ్ కేసులు
- గత 24 గంటల్లో కోవిడ్‌తో నలుగురు మృతి
- యూపీ, ఢిల్లీ, కర్ణాటక కేరళలో ఒక్కొక్కరు మృతి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కరోనా కలకలం



### పాక్ చైనాపై ఆధారపడితే..
## భారత్ సొంతంగా నిలదొక్కుకుంది

- ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌లో బలోపేతం చేసిన వ్యవస్థలనే ఉపయోగించాం
- 'పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది
- స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది.
- ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది

## అద్భుతమైన 'ఆపరేషన్' నిర్వహించారు

- తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాపెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సిడిఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారు
- ఇక కాల్పుల విరమణ అంశానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేస్తారు
- ఫైటర్ విమానాలు, ఆయుధాల సప్లయ్ ఆలస్యం అవుతున్నాయి
- ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కల్గిస్తోంది



**ఢిల్లీ**

పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు ఏమైనా కూలిపోయాయా? అని తాము అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ రాపెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సిడిఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఇకనైనా భారత్ ప్రభుత్వం దీన్ని నిరాకరించడం మానుకోవాలననారు. 'ఇదే విషయాన్ని రాహుల్ గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక కాల్పుల విరమణ అంశానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేస్తారని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్‌తో - మిగతా3లో



## జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం

- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది
- దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదు
- కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరం


### సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా
# 'జై తెలంగాణ' అనాలి

- కేసీఆర్‌కు ఒక కన్ను భారాస .. రెండో కన్ను జాగృతి సంస్థ
- తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసింది
- భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది
- జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు
- రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం.



**హైదరాబాద్**

తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడింది. ఈ సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయింది. ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తాం. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలి. - మిగతా3లో



## మంత్రి ఉత్తమ్ కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

- కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారు
- కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసు
- ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా
- మా పార్టీ నుంచి వెళ్లిన నేతలను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు: హరీశ్‌రావు

# సంపాదకీయం

## అచేతనంగా ఐక్యరాజ్యసమితి

డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, ఆయన విధానాలు ఐక్యరాజ్యసమితి (యుఎన్) దాని భద్రతా మండలి, ఇతర సంస్థలు గణనీయంగా బలహీనపడినాయి. ఉక్రెయిన్- రష్యా యుద్ధం, ఇజ్రాయెల్ -గాజా (పాలస్తీనా) సంఘర్షణలు మానవ హక్కుల ఉల్లంఘనలు, మానవ జాతి హననం వైపు దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు అమెరికా నుండి ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, ఆయుధ సహాయంతో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచంలో ఉగ్రవాదులకు నిలయాలుగా ఉన్న పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ మొదలైన దేశాల్లో వారిని పెంచి పోషించింది అమెరికానే. వారికి ఆర్థిక సహాయం చేసింది, ఆయుధాలు సమకూర్చిందీ, సైనిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందీ అమెరికానే. ఈ సంఘర్షణలలో వేలాది సైనికులు, సామాన్య పౌరులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు మరణిస్తున్నారు. గాజాలో ప్రజలు ఆకలి మంటలతో అల్లాడుతున్నారు, గాయాలతో సతమతమవుతున్నారు. ఇజ్రాయెల్ బాంబులతో వైమానిక దాడులు, అక్కడ ప్రజలకు తాగటానికి నీరు, తినటానికి ఆహారం, గాయాలకు, రోగాలకు ఔషధాలు అందకుండా చేస్తుంది. వారికి నిలువనీడ లేకుండాపోయింది. ప్రాణభయంతో వృద్ధులు, స్త్రీలు, పిసిపిల్లలతో పడుతూ, లేస్తూ పరుగులు పెడుతున్నారు. స్కూళ్లు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు ఇజ్రాయెల్ బాంబులతో ధ్వంసమయ్యాయి. ఈ ఇజ్రాయెల్ క్రూరత్వం వెనుక అండదండలు అందించేది అమెరికానే. ప్రపంచ దేశాలు మానవత్వం మరచి ఈ రెండు దేశాలను ఎదిరించలేక చేతులుకట్టుకుని, చేవచచ్చి చోద్యం చూస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఇతర సభ్యదేశాల నుండి వచ్చే వైద్య సహాయాన్ని, ఆహారాన్ని ఇజ్రాయెల్ సైన్యం రాక్షసత్వం తో అడ్డుకుంటోంది. ఈ పరిస్థితులు ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. ట్రంప్ రెండవ పర్యాయంలో అమెరికా ఐక్యరాజ్యసమితి నుండి దూరమై, దాని నిధులను గణనీయంగా తగ్గించింది. 2025 ఫిబ్రవరిలో ట్రంప్ పరిపాలన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యుఎన్‌హెచ్‌ఆర్‌సి) నుండి ఉపసంహరించుకుని, పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్ ఏజెన్సీ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ) నిధులను నిలిపివేసింది. అమెరికా, ఐక్యరాజ్యసమితి బడ్జెట్‌లో దాదాపు 25 శాతం వాటాను సమకూర్చే ప్రధాన దాతగా, ఈ నిధుల కోతలు యుఎన్ మానవతా కార్యక్రమాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ మయన్మార్‌లో సహాయాన్ని తగ్గించవలసి వచ్చింది. భద్రతా మండలిలో అమెరికా వీటో అధికారాన్ని ఉపయోగించి, గాజాలో మానవతా కోణంలో యుద్ధ విరామం కోసం ఉద్దేశించిన ప్రతిపాదనలను అడ్డుకుంది. 2023 అక్టోబర్‌లో బ్రెజిల్ ప్రతిపాదించిన ఒక తీర్మానం, గాజాలో మానవతా సహాయానికి అవసరమైన విరామం కోసం పిలుపునిచ్చినప్పటికీ అమెరికా వీటో కారణంగా విఫలమైంది. ఈ చర్యలు ఐక్యరాష్ట్రాల సంస్థ శాంతి స్థాపన లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమవడానికి దోహదపడ్డాయి. ఇప్పుడు అమెరికా నిధులు మంజూరు చేయకపోవడంతో ఐక్యరాజ్యసమితి నిర్వీర్యం అయింది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై యుద్ధం పేరుతో పసిబిడ్డలతో సహా మానవ మారణకాండను కొనసాగిస్తున్నందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయినా తన వీటో పవర్‌తో అడ్డుకుంటుంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో ట్రంప్ పరిపాలన ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేసి రష్యాతో శాంతి చర్చలను ప్రోత్సహించింది. 2025 ఫిబ్రవరిలో అమెరికా రష్యాతో రియాద్‌లో చర్చలు జరిపింది, ఉక్రెయిన్‌ను ప్రక్కన పెట్టి. ఈ చర్యలు ఉక్రెయిన్ భూభాగ సార్వభౌమత్వాన్ని రాజీచేసే అవకాశం ఉందని విమర్శలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఐరోపాలో రక్షణ ఖర్చులు పెరిగాయి. నాటో భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని, శక్తి సరఫరాను, ఆహార భద్రతను దెబ్బతీసింది. గాజా సంఘర్షణలో, ట్రంప్ విధానాలు ఇజ్రాయెల్‌కు అనుకూలంగా, పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఉన్నాయి. 2025 ఫిబ్రవరిలో, ట్రంప్ గాజాను 'మధ్యధరా రివియెరా'గా మార్చడానికి పాలస్తీనియన్లను ఈజిప్ట్, జోర్డాన్‌కు బలవంతంగా తరలించాలని ప్రతిపాదించాడు. దీనిని ఐక్యరాజ్యసమితి సంస్థ జాతి శుద్ధీకరణగా ఖండించింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే కాక, ఈజిప్ట్, జోర్డాన్‌తో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. గాజాలో 47,552మంది పౌరులు మరణించారు. 111,629 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ కక్షకట్టి బాంబు దాడులు చేస్తూనే ఉంది, ఎవరు హితబోధ చేసినా వినే పరిస్థితిలో లేదు. ఈ యుద్ధాలు పర్యావరణ విధ్వంసాన్ని కలిగించాయి. గాజాలో 69 శాతం భవనాలు ధ్వంసమయ్యాయి. 92 శాతం గృహాలు, 88 శాతం పాఠశాలలు నాశనమయ్యాయి. బాంబు దాడులు, అలాగే ఇంధన వినియోగం వాయు కాలుష్యాన్ని పెంచాయి. ఉక్రెయిన్ యుద్ధం శక్తి సరఫరా గొలుసులను అడ్డుకుంది, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని పెంచింది, ఇది వాతావరణ మార్పులను తీవ్రతరం చేసింది. ట్రంప్ విధానాలు ఐక్యరాష్ట్రాల సంస్థను బలహీనపరిచి, ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీశాయి. అమెరికా ఏకపక్ష చర్యలు, నిధుల కోతలు, ఇజ్రాయెల్‌కు అనుకూల వైఖరి సంఘర్షణలను మరింత తీవ్రతరం చేశాయి. ఐక్యరాష్ట్రాల సంస్థ ఆదర్శాలు, లక్ష్యాలు అమలుకు నోచుకోవడం లేదు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, సభ్యదేశాలు సమష్టిగా బాధ్యత తీసుకొని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించే విధంగా శాంతి చర్చలను ప్రోత్సహించాలి. ప్రపంచ శాంతికోసం ఐక్యరాష్ట్రాల సంస్థ బలోపేతం కావాలి. లేకపోతే మానవతా సంక్షోభాలు మరింత తీవ్రమవుతాయి.

# అందరికీ అమృతాహారం పాలు

నేడు పాలు లేదా పాల ఉత్పత్తులు వినియోగించని కుటుంబాలు లేవు. భారత్‌లో పాల వాడకం ఓ వారసత్వ సంపదగా, ఆరోగ్య ప్రదాయినిగా, కుటుంబ సభ్యుల అమృతాహారంగా నేటికీ ప్రముఖ స్థానాన్ని పొందింది. పాలను నేరుగా తాగడం, టీ రూపంలో వాడడం, పెరుగు/మజ్జిగ అన్నంలో భాగం కావడం, పాల నుంచి తయారు చేసిన తీపి పదార్థాలను తినడం, పాలతో తయారైన శీతల పానీయాలు వాడడం, నెయ్యి లేదా వెన్న వినియోగించడం సర్వసాధారణంగా కనిపిస్తుంది. వైజ్ఞానిక శాస్త్రం, సుస్థిరాభివృద్ధి, సామాజిక ప్రభావం, డిజిటల్ విప్లవం, ఇన్నొవేషన్, ప్రజారోగ్య విభాగాల ప్రత్యక్ష ప్రభావం పాల ఉత్పత్తుల రంగాలపై పడుతున్నాయి. పాల ఉత్పత్తులు పెరగడంతో భారత్‌లో శ్వేత విప్లవం ఊపందుకుంది. నేడు శ్వేత విప్లవంతో పాటు హరిత, పరిశుభ్రత, భవిష్యత్తుకు అనుకూల అండుగులు పడుతున్నాయి. 1992లో ప్రపంచ పాల ఉత్పత్తి 524 మిలియన్ టన్నులు ఉండగా, 2024లో 979 మిలియన్ టన్నుల వరకు పెరిగింది. కేవలం భారత్‌లోనే 2023 – 24లో పాల ఉత్పత్తి 239.3 మిలియన్ టన్నులుగా నమోదు అవుతూ ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి చేసే దేశంగా నిలుస్తున్నది. గత దశాబ్ద కాలంలో భారత్‌లో పాల తలసరి ఉత్పత్తి 48 శాతం పెరగడం గమనించారు. పాలను ఉత్పత్తి చేయడం, డైరీ ఉత్పత్తులను అందుబాటులోకి తేవడం, అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా పేద పిల్లలకు పాలను అందుబాటులోకి తీసుకురావడం నిరంతరం జరగాలి. భారతీయుల భోజనంలో పాల పదార్థాలు ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి. 2024–25 వివరాల ప్రకారం భారత్‌లో 239.30 మిలియన్ టన్నులు, యూరోపియన్ యూనియన్‌లో 149.63 మిలియన్ టన్నులు, యూఎస్‌లో 102.66 మిలియన్ టన్నులు, చైనాలో 43.95 మిలియన్ టన్నులు, రష్యాలో 32.50 మిలియన్ టన్నులు, బ్రెజిల్‌లో 27.99 మిలియన్ టన్నులు, న్యూజిలాండ్‌లో 61. 32 మిలియన్ టన్నుల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. క్షీర గ్రంధులు కలిగిన క్షీరదాలు లేదా మమ్మేల్స్ నుంచి పాలు విడుదల అవుతాయి. అత్యధిక పోషకాలు కలిగిన గాఢ తెల్లని ద్రావణాన్ని పాలు అని పిలుస్తాం. నేడు క్షీర ఉత్పత్తుల ఉద్యమం కొనసాగుతున్న భారత్ సగర్వంగా 01 జూన్ రోజున "ప్రపంచ పాల లేదా క్షీర దినోత్సవం (వరల్డ్ మిల్క్ డే)" పాటిస్తున్నది. పాల ఉత్పత్తి పెరగడంతో పోషకాహార అవగాహన కలిగిన వినియోగదారులు, ఆవిష్కరణలతో కూడిన కంపెనీలు, అమిత అంకితభావం కలిగిన సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతున్నది. పాలలో కాల్షియం (29%), విటమిన్ డి(25%), పొటాషియం, ప్రోటీన్లు(17%), మెగ్నీషియం, సెలీనియం, ఫాస్ఫరస్(23%), విటమిన్ బి–12(15%), రైబోఫ్లావిన్(23%) లాంటి పలు ప్రధాన పోషకాలు ఉంటాయి. పాల ఉత్పత్తులతో గ్రామీణ రైతు కుటుంబాలు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయం పెంచుకోవడానికి అధిక కృషి జరుగుతోంది. పాల ఉత్పత్తులను తయారు చేసే డైరీ పరిశ్రమలు భారత్‌లో అధికంగా ఉన్నాయి. ఐరాసలోని "ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్" చొరవతో "ప్రపంచ పాల దినోత్సవం" కొనసాగుతున్నది. 2025 ప్రపంచ పాల దినం ఇతివృత్తంగా "డైరీ ఉత్పత్తుల శక్తిని తెలుసుకుందాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పాల చేసే మేలును తలుచుకుందాం, పాలను మన భోజనంలో భాగం చేసుకుందాం. ప్రపంచ పాల దినోత్సవం వేదికగా పాల ప్రాధాన్యాన్ని వివరించడం, పాల వినియోగాన్ని పెంచడం, సంపూర్ణ ఆరోగ్య సిద్ధికి పాలను అమృతాహారంగా ప్రతి రోజు అన్ని వయస్సుల ప్రజలు, ముఖ్యంగా పిల్లలు విధిగా వాడడం లాంటి లక్ష్యాలను అధిగమించడానికి కృషి జరుగుతుంది. నేడు మన సమాజంలో పేద వర్గాలను పాల వినియోగం వైపు మరల్చగలిగితే రేపటి ప్రజారోగ్యం పక్కా అవుతుంది, నేటి పిల్లలు రేపటి ఆరోగ్య పౌరులు అవుతారు.

# విలక్షణ రాజకీయ నాయకుడు నీలం సంజీవరెడ్డి

నీలం సంజీవరెడ్డి విలక్షణ నాయకులు. భారత దివంగత రాష్ట్రపతి సంజీవరెడ్డి రాజకీయ జీవితం అనేక ఒడిదుడుకులతో కూడుకున్నది. విజయాలు, అపజయాలు, త్యాగాలు, సాహసోపేత నిర్ణయాలు, రాజకీయపు ఎత్తుగడలతో కూడిన రాజకీయ జీవితం ఆయనది. 1940 ల నుండి 1970ల వరకు మూడు దశాబ్దాల రాష్ట్ర, దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన ప్రతి ముఖ్య సంఘటనతోను ఆయనకు ప్రత్యేక, ప్రత్యక్ష, సంబంధాలు, ప్రమేయాలు ఉన్నాయి. భారత రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అరుదైన రికార్డు రాష్ట్రపతి సంజీవరెడ్డికే దక్కింది. లోక సభాపతిగా ఎన్నిక కాగానే, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మొదటి లోక్‌సభ సభాపతి, సంజీవరెడ్డి కావడం విశేషం. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి అధికారపక్ష – ప్రతిపక్షం మధ్య సమన్వయ సాధనకు కృషి చేసి, స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన ఆదర్శ నేత నీలం.లోక్‌సభ సభాపతిగా రెండు సార్లు ఎన్నికై, రెండుసార్లూ రాష్ట్రపతిగా పోటీ చేసేందుకై రాజీనామా చేసిన చరిత్ర ఆయనకు ఉంది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు, ఆ తరువాతి రాజకీయ చరిత్రలతో సంజీవరెడ్డి పాత్ర విస్మరించ రానిది. నీలం సంజీవరెడ్డి (మే 19, 1913 – జూన్ 1, 1996) భారత రాష్ట్రపతి గా, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, లోక్‌సభ సభాపతిగా, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, అఖిల భారత కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా వివిధ పదవులను అలంకరించి, ప్రజల మన్ననలను పొందిన సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి సంజీవ రెడ్డి. అనంతపురం జిల్లా, ఇల్లూరు గ్రామంలో 1913, మే 18 న రైతుబిడ్డగా సంజీవరెడ్డి జన్మించారు. మద్రాసు దివ్యజ్ఞాన సమాజం పాఠశాల లోను, అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోను చదువుకున్నారు. 1929 లోనే మహాత్మా గాంధీ స్ఫూర్తితో చదువును పక్కనపెట్టి రాజకీయాల్లో చేరి స్వాతంత్ర్య పోరాటం వైపు దృష్టి సారించారు. 1937లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీకి కార్యదర్శిగా ఎన్నికై దాదాపు పదేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు.1940, 1945 ల మధ్య ఎక్కువకాలం అతను జైలులో ఉన్నారు. 1946లో మద్రాసు శాసనసభకు, తర్వాత 1947లో రాజ్యాంగ నిర్మాణ సంఘమైన రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. 1949 నుండి 1951 వరకు మద్రాసు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసారు. 1951 లో ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు మంత్రిపదవికి రాజీనామా చేసారు. 1951లో ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్.జి.రంగాతో పోటీ పడ్డారు. ప్రకాశం పంతులు మద్దతు ఉన్నా, రంగాను ఆ ఎన్నికలలో ఓడించారు. ఫలితంగా ఆచార్య రంగా, ప్రకాశం కాంగ్రెసును వదిలి వెళ్ళారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు సంయుక్త మద్రాసు రాష్ట్ర శాసనసభ సభ్యుల నుండి కొత్త రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పక్ష నాయకుణ్ణి ఎన్నుకునే సమయంలో సంజీవరెడ్డి పోటీలేకుండా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి పదవి తథ్యమైనా, అప్పటి రాజకీయాల ఫలితంగా తాను తప్పుకుని టంగుటూరి ప్రకాశం పంతులుకు నాయకత్వం అప్పగించి, ఉప ముఖ్యమంత్రి అయ్యారు. మళ్ళీ 1955లో రాజకీయాల ఫలితంగానే ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని వదులుకున్నారు. అప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చెయ్యడానికి ఎన్.జి.రంగా నాయకత్వం లోని కృషికార్ లోక్ పార్టీ మద్దతు కాంగ్రెసుకు అవసరమైంది. అయితే బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి అయితేనే తాము మద్దతు ఇస్తామని రంగా ప్రకటించడంతో తాను తప్పుకుని మళ్ళీ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణలో సంజీవరెడ్డిది ప్రముఖపాత్ర. రాష్ట్ర స్థాపనలో ప్రధాన, నిర్ణాయక ఘట్టమైన పెద్దమనుషుల ఒప్పందంలో ఆంధ్ర తరపున అప్పటి ఆంధ్ర ముఖ్యమంత్రి, బెజవాడ గోపాలరెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి కూడా పాల్గొని ఒప్పందంపై సంతకం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరించాక, కాంగ్రెసు శాసనసభాపక్ష నాయకుడిగా బెజవాడ గోపాలరెడ్డిని ఓడించి, తాను ముఖ్యమంత్రి అయ్యారు. అల్లూరి సత్యనారాయణ రాజును రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవి పోటికి నిలబెట్టి, రంగాను ఓడించారు. 1960లో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్ష పదవికి తాను ఎన్నికవడంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసారు. అలా కాంగ్రెసు అధ్యక్షుడిగా రెండేళ్ళు పనిచేసి, మళ్ళీ 1962లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. రవాణా సంస్థల జాతీయాకరణ వివాదంలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టడంతో 1964 ఫిబ్రవరి 29 న పదవికి రాజీనామా చేసారు. తర్వాత కేంద్ర రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారు. 1964 జూన్ 9 న లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వంలో ఉక్కు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1967లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో కూడా కొద్దికాలం మంత్రిగా చేసారు. 1967లో నాలుగవ లోక్‌సభకు హిందూపురం నియోజకవర్గం నుండి ఎన్నికై, లోక్‌సభకు సభాపతిగా కూడా ఎన్నికయ్యారు. సభాపతి నిష్పాక్షికంగా ఉండాలనే ఉద్దేశంతో ఎన్నిక కాగానే, కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా చేసాడు. కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు 1969 జూలై 10న బెంగళూరులో సమావేశం అయి, పార్టీ అధ్యక్షుడు నిజలింగప్ప, ప్రధాని ఇందిర సహా పార్టీలోని పెద్దలు కె. కామరాజ్, మొరార్జీ దేశాయి తదితరుల చర్చల అనంతరం 1969 జూలై 19 న సభాపతి పదవికి రాజీనామా చేసి, రాష్ట్రపతి పదవికి ఇందిరా గాంధీకి ఇష్టం లేకున్నా, కాంగ్రెస్ సీనియర్ నేతల నిర్ణయం మేరకు, ఇందిర నామినేషన్ దాఖలు లు వెంట రాగా, పోటీ చేసారు. "అంతరాత్మ ప్రబోధం" అనే ఇందిర నినాదంతో, కాంగ్రెసు అంతర్గత రాజకీయాల ఫలితంగా మరో తెలుగు వారు – వి.వి.గిరి – చేతిలో కొద్ది తేడాతో ఓడి పోయారు. 1969 ఆగస్టులో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తంగా 8,36,337 ఓట్లు నమోదు కాగా, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన వి.వి. గిరికి 4,20,077 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి నీలం సంజీవరెడ్డికి 4,05,427 ఓట్లు వచ్చాయి. రెండో ప్రాధాన్యత ఓట్లతో వి.వి. గిరి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. తర్వాత పరిణామాలతో 1969 చివర్లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది.1975 లో జయప్రకాశ్ నారాయణ్ హైదరాబాదులో జరిపిన పర్యటనతో రాజకీయాల్లో తిరిగి క్రియాశీల రాజకీయాల్లో పాలు పంచుకున్నారు. 1977లో ఎమర్జెన్సీ తరువాత, జనతాపార్టీ ప్రభంజనం.

.. కాంగ్రెసును అధికారం నుండి దూరం చేసి నపుడు, తెలుగు ప్రజలు మాత్రం కాంగ్రెసు వైపే ఉన్నారు, పట్టం కట్టారు. 42 స్థానాలకుగాను, 41ని కాంగ్రెసు గెలుచుకుంది. జనతాపార్టీ గెలిచిన ఒక్క స్థానమూ మాత్రం సంజీవరెడ్డిదే కావడం గమనార్హం. అలా మళ్ళీ లోక్‌సభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.1977లో రాష్ట్రపతిగా ఉన్న ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మరణించడంతో నీలం సంజీవరెడ్డిని ఎన్నుకునేందుకు నాటి జనతా పార్టీ నిర్ణయం తీసుకాగా, విపక్షంలో ఉన్న ఇందిరా గాంధీ కూడా సంజీవ రెడ్డికి మద్దతివ్వడంతో సంజీవరెడ్డి ఏకగ్రీవంగా రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు.

1982 లో రాష్ట్రపతి పదవి నిర్వహణ పూర్తయ్యాక, రాజకీయాల నుండి శాశ్వతంగా దూరమై, బెంగుళూరులో స్థిరపడగా ,1996 జూన్ 1 న నీలం సంజీవరెడ్డి మరణించారు.

# చిన్నారుల భవిష్యత్తు అంధకారమేనా!

నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా– దేశంలో బాలలందరికీ విద్య గగన కుసుమమే అవుతోంది. సార్వత్రిక విద్యా వ్యాప్తికి ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విద్యాగంధం లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్య త్తును అంధకార మయం చేసుకుంటున్నారు.ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్తోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపు తున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించు కునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం.ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశిం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాద నపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# వీరనారి అహల్యాదేవి హొల్కర్

ప్రస్తుతం మహారాష్ట్రలో ఉన్న అహల్యానగర్ జిల్లాకు చెందిన చోండీ గ్రామంలో పాటిల్ లేదా చీఫ్ అయిన సుశీల – మంకోజీ షిండే దంపతులకు 31 మే 1725న జన్మించింది అహల్యాబాయి. నాటి కాలంలో బాలికలు పాఠశాలకు వెళ్లే వారు కానప్పటికీ తల్లితండ్రుల చొరవతో చదవడం, రాయడం నేర్చుకుంది. నిరాడంబరమైన కుటుంబంలోంచి ఎదిగిన 8 ఏండ్ల అహల్యాబాయి ఆలయ సేవలను, భక్తిని, ప్రవర్తనను గమనించిన మాల్వా ప్రాంత సైనిక కమాండర్ మల్హార్ రావు వెంటనే తన 10 ఏండ్ల కుమారుడు ఖండేరావుకు తగిన వధువుగా ఎంపిక చేసుకొని వివాహం జరిపించారు. 1745లో ఆ యువ జంటకు మలే రావు అనే కుమారుడు, 1748లో ముక్తాబాయి అనే కూతురు జన్మించారు. 1754లో కుంబేర్ ముట్టడి సమయంలో జరిగిన ఫిరంగుల కాల్పుల్లో ఖండేరావు మరణించగా నాటి ఆచారం ప్రకారం సతీ సజీవ దమనం చేసుకోవడానికి సిద్ధపడిన అహల్యాబాయిని మామ గారైన మల్హార్‌రావు ఒప్పించి తన కోడలును కాపాడారు. విధవరాలైన అహల్యాబాయికి రాజ నీతి, రాజ్య పాలన, యుద్ధ నైపుణ్యాలు, ప్రజా సంక్షేమాల్లో శిక్షణ ఇవ్వడంతో ఆమె రాజ్య వ్యవహారాలను చక్కగా చూసుకోవడం జరిగింది. 1766లో మామ గారైన మల్హార్ రావు మరణించడంతో తన కుమారుడు మలేరావు రాజ్య బాధ్యతలను తీసుకోవడం, మానసిక అనారోగ్యంతో తన కుమారుడు మరణించడంతో దెబ్బ మీద దెబ్బ పడినట్లు అహల్యాబాయిని సమస్యలు వెంటాడాయి. నాడు స్త్రీల రాజ్య పాలనకు అనర్హులుగా పరిగణించాడే వారు. కాని అహల్యాబాయి శక్తి, యుక్తి, పాలనా పటిమ, ప్రవృత్తి లాంటి పలు సామర్థ్యాన్ని గుర్తించిన నాటి మరాఠా ముఖ్యులు ఆమె సింహాసనం స్వీకరించడానికి అంగీకారం తెలిపారు. అహల్యాబాయి మహారాణిగా పదవి చేపట్టిన తర్వాత తన సైన్యాన్ని ఆధునీకరిస్తూ బలోపేతం చేయడం, దౌత్య సంబంధాలను పటిష్ట పరచడం, పరిపాలనలో తనదైన ముద్రను చూపడంతో పాటు నిర్మాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇచ్చేది. ఆమె సమర్థవంతమైన పాలనలో ప్రజలు శాంతి, స్థిరత్వం, పురోగతి, ఆధ్యాత్మిక వికాసం లాంటి అంశాలను రుచి చూడగలిగారు. ప్రజలతో మమేకం అవుతూ వారి యోగక్షేమాలు చూసుకుంటూ రామరాజ్యా స్థాపన చేసిన అహల్యాబాయి మహారాణి నాటి ప్రజల ఆరాధ్య దైవంగా మారిపోయారు. నాడు మహిళలు పాటించే పర్దా లేదా స్త్రీల ఏకాంతవాసం ఆచారాన్ని పాటించకుండా ప్రజలతో నేరుగా ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉండేది. వివాదాల పరిష్కారం కోసం కోర్టులను కూడా స్థాపించడా అహల్యాబాయి రాణికి మాత్రమే ప్రత్యేకం. యుద్ధ భూమిలో తన సామర్థ్యాన్ని ప్రదర్శించిన ఒక సామాన్య వ్యక్తికి తన కూతురును ఇచ్చి వివాహం జరిపించడం అహల్యాబాయి దార్శనికతకే నిదర్శనం. మహారాణిగా అహల్యాబాయి అనేక కోటలు, రోడ్లు, బావులు,వధర్మశాలలు, హిందూ దేవాలయాలు విశ్రాంతి గృహాలను నిర్మించడంతో పాటు నర్మదలా నది ఒడ్డున తన రాజధానిగా మహేశ్వర్(శివుని నివాసం)ను (నేటి మధ్యప్రదేశ్) నిర్ణయించింది. అనేక మంది కళాకారులు, శిల్పులకు ఉపాధి కల్పించడమా కాకుండా వారణాసి, ఘృష్ణేశ్వర్, త్రంబక్, గయా, పుష్కర్, ద్వారక, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, మథుర, శ్రీశైలం, బృందావన్, నాథద్వారా, బద్రీనాథ్, కేదార్నాథ్ లాంటి పలు ఆలయాలను పునర్నిర్మించడం జరిగింది. శివుడికి నివాళిగా దేశవ్యాప్తంగా జ్యోతిర్లింగాలను పునరుత్థానం చేసింది. మొగుల్ చక్రవర్తి ఔరంగజేబు కాశీ ఆలయాన్ని నాశనం చేసిన శతాబ్దం తర్వాత, ఆమె 1780లో కాశీ ఆలయాన్ని పునర్నిర్మించింది. మహేశ్వర్‌లో వస్త్ర పరిశ్రమను సహితం స్థాపించడం జరిగింది. 13 ఆగష్టు 1795న అహల్యాబాయి హొల్కర్ మహారాణి మరణించడంతో మల్హార్ రావు దత్తపుత్రుడు తుకోజీ రావు సింహాసనం అధిష్టించిన రెండు ఏండ్ల తర్వాత తన కుమారుడు జస్వంత్ రావుకు సింహాసనం వదులుకున్నారు. 1804లో బ్రిటీష్ వారితో యుద్ధంలో ఓడిపోయినా చివరి హొల్కర్ పాలకుడిగా మిగిలి పోయారు. మహారాణి అహల్యాబాయి హొల్కర్ బహుముఖ ప్రజ్ఞకు గుర్తుగా ఇండోర్ విమానాశ్రయానికి అహల్యాబాయినహొల్కర్ విమానాశ్రయంగా, ఇండోర్‌లోని విశ్వవిద్యాలయానికి దేవి అహల్యాబాయి యూనివర్సిటీగా, సోలాపూర్‌లోని విశ్వవిద్యాలయానికి పుణ్యశ్లోక్ అహల్యాదేవి హొల్కర్ యూనివర్సిటీగా పేరు పెట్టడం జరిగింది. పాలనలో దాతృత్వం, సామాజిక సంస్కరణలు, కళలు, సంస్కృతికి మద్దతుగా నిలిచిన అహల్యాబాయి నేటి ఇండోర్ నగర అభివృద్ధికి నాడే పటిష్ట బీజాలు నాటారు. వితంతువులకు ఆస్తి హక్కు, మహిళాసాధికారతలకు పెద్ద పీట వేశారు.

# వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి,

-వర్షాలకు ముందే ధాన్యం తరలింపు పూర్తి చేయండి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ మే 31(ప్రుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి రైతుల నుండి సేకరిస్తున్న వరి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్ఫాలిన్ లు అందుబాటులో ఉన్నాయని, వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... లారీల కొరత లేదని, తేమ శాతం 17 వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలిల కొరత లేకుండా చూసుకోవాలని ధాన్యం తరలింపు వేగంగా జరగాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నుండి తరలించేందుకు ఒకేరోజు అవసరమైనన్ని లారీలు అందుబాటులో ఉంచి తరలించాలని, అవసరమైతే ఇంకొన్ని లారీలు సమకూర్చుతామని రైతులకు భరోసా కల్పించారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి ముందుగా రావడం వల్ల రైతులు కొంత ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ వాతావరణ మార్పు కు అనుగుణంగా రైతులు సైతం పంట కోతలు త్వరగా ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసే వరకు వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి ఉంచాలని రైతులను సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, డిఎం సివిల్ సప్లై రాజేందర్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, పెద్దకొత్తపల్లి తహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ తదితర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు

# ఉపాధి అవకతవకలపై ప్రచురితమైన కథనానికి స్పందించిన అదనపు కలెక్టర్


ప్రుదయం
Hyderabad 29 May 2025 Page 4
ఎన్ఎంఎంఎస్ యాప్ లో ఎవరి ఫోటోతోనైనా మాస్టర్లు వేయొచ్చా?
నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు ఉండవా?


భద్రాద్రి కొత్తగూడెం మే 31 (ప్రుదయం ప్రతినిధి)గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపై గురువారం రోజున ప్రుదయం దినపత్రికలో పని ప్రదేశంలో లేని కూలీకి బదులు వేరొక మనిషిని సృష్టించి తప్పుడు ఫోటోలతో మాస్టర్లు వేస్తూ ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని ప్రభుత్వా అధికారులను తప్పుదారి పట్టించే ధోరణి కొనసాగిస్తున్నారన్న ఆరోపణలపై ప్రచురితమైన కథనానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ ,ఎం. విద్యాచందన, స్పందించి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని ప్రదేశంలో పనిచేసే కూలీల ఫోటోలతో మాత్రమే మాస్టర్లు వేయాలని ప్రభుత్వ నిబంధనలతో సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ ఎవరి ఇష్టానుసారంగా వారు ఎన్ఎంఎంఎస్ యాప్ లో ఒకరి ఫోటో కి బదులు మరొకరి ఫోటోతో మాస్టర్లు వేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తూ గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి సంబంధితలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు,

-1,23,375 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటివరకుకొనుగోలు,
-రూ.283 కోట్ల.75 లక్షలు రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపు.
-జిల్లాలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం,
232 కేంద్రాల్లో కొనుగోలు,
-జిల్లాలో ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించేలా అధికారుల పర్యవేక్షణ,
-జిల్లాలో గత రబీ సీజన్ కంటే ఎక్కువగా ధాన్యం కొనుగోళ్ళు,
-గతం కంటే వేగంగా రైతులకు చెల్లింపులు,
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ మే 31(ప్రుదయం ప్రతినిధి) జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఈ విషయంలో అన్నదాతలు ఏమాత్రం ఆందోళన చెందవద్దని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శనివారం కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే టార్పాలిన్లు, ధాన్యం తూకం వేయడంతో పాటు వెంటనే రైసుమిల్లులకు పంపించేందుకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు ముందస్తుగానే అవసరమైన సూచనలు చేశామని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మొత్తం కొనుగోలు చేయడంతో పాటు వారికి త్వరితగతిన ధాన్యం డబ్బులు అకౌంట్లలో వచ్చేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. దీనికి సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని... ఈ విషయంలో ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే ఐకేపీ ద్వారా 70, పీఏసీఎస్ (ప్యాక్స్) ద్వారా 160, మెప్మా ద్వారా 2 మొత్తం కలిపి 232 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రైతుల నుంచి కొనుగోళ్ళు చేసిన ధాన్యాన్ని వెంటనే జిల్లాలోని 12 బాయిల్డ్, 29 రా రైస్ మిల్లులు మొత్తం 41 రైసుమిల్లులకు పంపించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు 1,23,375 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 21,329 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు...అందులో 63,427 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ఉండగా... 59,948 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. అందుకు సంబంధించి రూ.283 కోట్ల.75 లక్షలు, విలువైన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గత 2023%-%2024 రబీ సీజన్లో 52,961 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా.. అప్పటితో పోలిస్తే ప్రస్తుత రబీ సీజన్లో ఇప్పటి వరకు 1,23,375 మెట్రిక్ టన్నుల అధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రస్తుత 2024-%-%2025 రబీ సీజన్ ముగిసే సమయానికి అదనంగా మరో మూడు రెట్లు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని... ఈ విషయంలో అన్నదాతలు ఏమాత్రం ఆందోళన చెందకూడదని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్ళు చేస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

# జర్నలిజం ఒక పవిత్రమైన వృత్తి

పేట ఆర్డిఓ రామచందర్ నాయక్



నారాయణపేటటౌన్ మే31(ప్రుదయం ప్రతినిధి) జర్నలిజం ఒక పవిత్రమైన వృత్తి అని,సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని నారాయణ పేట ఆర్డీఓ రాంచందర్ నాయక్ అన్నారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల వేడుకల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 ఆధ్వర్యంలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ సంబరాలలో ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులతో కలిసి ఆర్డీఓ రామచందర్ నాయక్ పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆ తర్వాత ఆ యూనియన్ జర్నలిస్ట్ లతో కలిసి కేక్ కట్ చేశారు. బాణసంచా పేలుస్తూ జర్నలిస్టులు సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ జర్నలిస్టల ఫోరం కన్వీనర్ అల్లం నారాయణ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జర్నలిస్టుల నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్ట్ ల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు తరలివెళ్ళిన జర్నలిస్టులు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జాతీయ కార్యవర్గ సభ్యులు వారధి నవీన్ కుమార్ రెడ్డి, టి యు డబ్ల్యు జే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు కలాల్ ఆనంద్ కుమార్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల సంబరాలు జరుపుకునేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జాతీయ కార్యవర్గ సభ్యులు వారధి నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కలాల్ ఆనంద్ కుమార్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అవుటి రాజశేఖర్ , నారాయణ పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిల నేతృత్వంలో ప్రత్యేక వాహనాలు ఛలో జల విహార్ ఛలో హైదరాబాద్ అంటూ బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల పాటు దగా పడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం మలిదశ ఉద్యమంలో టిజెఫ్ రాష్ట్ర అధ్యక్షులు , తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టులను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం కీలక పాత్ర పోషించిందన్నారు. ఇది కలం కవాతు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదాన్ని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్, రమేష్ గౌడ్, అంబదాస్, వెంకట్రాములు, రఫీ, శ్రీధర్, మధుసూదన్, కృష్ణ, వెంకటేష్, హర్షద్, రహీమ్, రహమతుల్ల, మహమ్మద్ హుస్సేన్ పాషా, జహీర్ సోఫీ, హజార్, నవాజ్, ఫోటో గ్రాఫర్ తాహిర్ లు తరలివెళ్లారు.

# తాడి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు..

బాధితుని ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరిన గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బాల్య మల్లేశం



పర్వతగిరి, మే31(ప్రుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం జమలాపురం గ్రామంలో శనివారం ఉదయం దుడ్డు సంపత్ అను వ్యక్తి తాడి చెట్టు ఎక్కుతుండగా తాడిచెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కింద జారిపడి తీవ్రంగా గాయపడి అతని కాలు నడుము విరగడం జరిగిందని 108 అంబులెన్సు కు ఫోన్ చెసి అంబులెన్సు లో వరంగల్ యం జీ యం హాస్పిటల్ కు తీసుకొని పోవటంజరిగిందని,అతని కాలు నడుము విరగడం జరిగింది బాధితుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా జమాలపురం గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బాల్య మల్లేశం గౌడ్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య వెంకట్ రాజ్ గౌడ్ మరియు కారింగుల అరవింద్ గౌడ్ , దుడ్డు నాగరాజుగౌడ్ కోరారు.

# సిఎంఆర్ఆఫ్ చెక్కులను పంపిణి చేసిన కూన శ్రీశైలం గౌడ్...



కుత్బుల్లాపూర్, మే 31,(ప్రుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద బి.విజయలక్ష్మికి రూ.60,000/-, ఎర్రబెల్లి సుష్మ కు రూ.60,000/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ పేదలకు కొండంత అండగా మారిందాన్నారు..రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా ఏ. నరేష్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి మే 31(ప్రుదయం ప్రతినిధి) భూపాలపల్లి అదనపు ఎస్పీ గా ఏ. నరేష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.పోలిసు శాఖలో 1991 సంవత్సరంలో ఎస్సైగా ఎంపికయిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్,రాయకల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో ఎస్సైగా విధులు నిర్వహించి, 2006 లో సీఐగా పదోన్నతి పొంది, సీఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీ గా పదోన్నతి పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసిపి గా విధులు నిర్వర్తిస్తూ, 2023 లో అదనపు ఎస్పిగా ప్రమోషన్ పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అదనపు డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వర్తిస్తూ, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా బదిలీపై రావడం జరిగింది.

అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ, ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

# ధూమపానానికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

సంగారెడ్డి, మే31(ప్రుదయం ప్రతినిధి): ప్రతి ఒక్కరు ధూమపానానికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి అన్నారు. సంగారెడ్డి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సమావేశం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆస్తమా రావడానికి సీక్రెట్ తాగడం కూడా ఓ కారణమైన అని చెప్పారు. పొగాకు వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'వరల్డ్ నో టొబాకో డే' నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# ఆపదలో ఉన్న ఆడబిడ్డకు ఆపన్నహస్తం అందించిన టీజీడబ్ల్యూడబ్ల్యూసి



జన్నారం, మే 31(ప్రుదయం విలేకరి) అనారోగ్యంతో బాధపడుతున్న యువతికి తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలాజీ శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఆంధ్రప్రదేశ్ తాడేపల్లి గూడెం కి చెందిన ధనలక్ష్మి ఒమన్ దేశం మస్కట్ లోని ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతుంది.కాగా ఆమె స్పాన్సర్ విదేశీ ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల వరకు స్వదేశానికి తిరిగి పంపడం కుదరదని,ఆమెను పంపించేందుకు 1,22,000 చెల్లించాలని ఇండియన్ ఏంబసి ని డిమాండ్ చేశారు.ధనలక్ష్మి ఆర్థిక పరిస్థితి బాగోలేక అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న శ్రీనివాస్ వెంటనే స్పందించి ధనలక్ష్మి తో మాట్లాడి లేబర్ రిక్రూట్మెంట్ కార్యాలయంపై ఒత్తిడి తీసుకోచ్చి ఎలాంటి జరిమానా లేకుండా 1,22,000/- రూపాయలు చెల్లించి ధనలక్ష్మి ని స్వదేశానికి పంపేలా చేశారు.ధనలక్ష్మి స్వదేశానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగ్తే శ్రీనివాస్ ను వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమన్న అభినందించారు.విదేశాల్లో ఆపదలో ఉన్న తెలుగువారికి ఎల్లప్పుడూ అండగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి అండగా ఉంటుందని అన్నారు.

# తొట్టిపంపు గ్రామంలో కనుల పండువగా బాల పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రాణ ప్రతిష్ట

వైభవోపేతంగా జీవ ధ్వజస్థంబ ధార్మిక క్రతువు





అన్నపు రెడ్డిపల్లి మే31(ప్రుదయం ప్రతినిధి): అన్నపురెడ్డిపల్లి మండలంలో ఆదివాసీల గ్రామం తొట్టిపంపు గ్రామంలో అంగరంగ వైభవంగా కనుల పండుగగా వేదమంత్రోచరణతో మార్మోగింది.శ్రీ బాల పెద్దమ్మతల్లివిగ్రహ ప్రతిష్ఠాపన ఆలయ అభివృద్ధి వ్యయ ప్రధాత, ధర్మకర్త హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజ కార్మిక క్రతువును అత్యంత వైభవంగా నిర్వహించారు.నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో జీవ ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠన పురస్కరించుకొని మహిళలు అమ్మవారికి బోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నేపథ్యంలో యాగశాల నందు 30 మంది పుణ్య దంపతులు హెూమంలో పాల్గొని భక్తి శ్రద్దలతో విశేష పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ తో గ్రామంలో యావత్తు భక్తుల కోలాహలం తో పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు కొట్టి,నైవేద్యంగా బోనంను సమర్పించి, జీవ ధ్వజస్తంభం వద్ద నవధాన్యలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ధార్మిక విశిష్ట కార్యంలో వివిధ గ్రామాల భక్తులు, బంధువులతో ఆలయ ప్రాంగణం జన సంద్రంగా మారింది. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూసిన ఈ దైవ కార్యంలో ముఖ్యంగా ఆడపడుచులు పెద్దఎత్తున భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నివేదనలు సమర్పించుకున్నారు. విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఆదివాసీ నేత, గ్రామపెద్దలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే తాటి ప్రారంభించారు. అమ్మ వారి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠానంతరం పూర్ణహుతి కార్యక్రమాన్ని మారగాని శ్రీనివాసరావు చేతుల మీదగా నిర్వహించారు. వివిధ గ్రామాల వేలాది మంది భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మ వారికి పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు,మహా అన్న దానం ను స్వీకరించారు...

# ప్రజాపాలనలో "పేదల సంక్షేమానికి" పెద్ద పీట... ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి/ మోత్కూర్ మే31ప్రుదయం (ప్రతినిధి): ప్రజా పాలనలో పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని మోత్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 87 మంది లబ్ధిదారులకు 87,10,092 లక్షల విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజాపాలనలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే సామేల్ అన్నారు.

# రాయితీ జీవో ను విడుదల చేసిన డిఇఓ గోవిందరాజులు



నారాయణపేట టౌన్ మే31(ప్రుదయం ప్రతినిధి)వచ్చే విద్యా సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లల చదువుకై ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాయితీ జీవోను నారాయణపేట జిల్లా విద్యాధికారి గోవింద రాజులు అధికారికంగా శనివారం జీవో కాపీని విడుదల చేశారు. ప్రైవేట్ పాఠశాలలో చదివే జర్నలిస్టుల పిల్లల చదువుకై ఈ జీవో కాపీ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 శాతం రాయితీపై ఈ జీవో కాపీ వర్తిస్తుందని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదివే జర్నలిస్టుల పిల్లల విద్యాభివృద్ధికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకరించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. మొదటి బిడ్డకు 100 శాతం రెండో బిడ్డకు 50శాతంపై ఈ రాయితీ వర్తిస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకొని చదువు కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె ఐ జె యు జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, రఘు ఘనప, నక్క శీను ,విద్యాశాఖ కన్వీనర్ ఆకుల రాజేష్, సూరి, యాదగిరి ప్రవీణ్ కుమార్, నరసింహ లతోపాటు తదితరులు ఉన్నారు.

# మూడో రోజుకి చేరుకున్న రిలే నిరాహార దీక్ష

ఆసిఫాబాద్, మే31ప్రుదయం (ప్రతినిధి): : కొమురం భీము ఆసిఫాబాద్ జిల్లాలో ఆదిమ గిరిజనుల భూ సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు నేటికి మూడు రోజులు అవుతున్న ప్రభుత్వం మరియు భూ సంబంధిత అధికారులు ఎవరు స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని రాజ్ గోండ్ సేవా సమితి గొండ్వాన పంచాయతీ కాగజ్ నగర్ డివిజన్ అధ్యక్షులు సుర్పంమరు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ కు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు కై వినతి

మంచిర్యాల, మే31ప్రుదయం (ప్రతినిధి): విశ్రాంత ఉద్యోగుల సంఘం కాగజ్‌నగర్ యూనిట్ సభ్యులు శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సతీష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ కొరకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని వారిని కోరారు. మేనేజర్ సానుకూలంగా స్పందించి, జూన్ 2వ తేదీ నుండి పెన్షనర్స్ కు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదరులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో జూన్ 3 నుండి జరిగే గ్రామ రెవెన్యూ సదస్సులు

మల్కాజిగిరి జిల్లా మే31ప్రుదయం (ప్రతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో జూన్ 3 నుండి జరిగే గ్రామ రెవెన్యూ సదస్సుల పై డిఆర్‌ఓలతో కలిసి అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అవగాహన కార్యక్రమాన్ని మేడ్చల్ నిర్వహించి రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి అవసరమైన సలహాలను సూచనలను అందించారు. శనివారం నిర్వహించిన ఈ సమావేశంలో అదనపు కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా నిర్వహించాలనే ప్రక్రియను వివరంగా తెలియజేసారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామంలో ఒకరోజు ముందుగానే గ్రామ ప్రజలకు తెలియజేయాలని, వారి అర్జీలతో పాటు సంబంధిత డాక్యుమెంట్ల కాపీలను అందుబాటులో ఉంచుకునేలా తెలపాలని సూచించారు. ఏవిధమైన అర్జీ అనే అంశాన్ని అర్జీల ఫారంలలో నిర్దేశిత కాలమ్ లలో తప్పనిసరిగా కోడ్ చేయాలన్నారు.



కేటగిరిల వారిగా అంశాలను పరిశీలించి అర్జీలను వెంట వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. ల్యాప్ టాప్ లు, స్టేషనరీ, ప్రింటర్లను, త్రాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులకు సరిపడా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీలలో సర్వే నంబర్లను, భూ విస్తీర్ణం, ఏ విధంగా సంక్రమించింది అనే భూ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అర్జీలను ముందుగా ధరణీలో ఉన్నదా లేదా అనే అంశాన్ని ముందుగా పరిశీలించాలన్నారు. అర్జీలకు అవసరమైన రసీదులను దరఖాస్తుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అవసరమైన మేరకు నోటీసులు జారీ చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలనలు చేయాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం సదస్సులో వచ్చిన దరఖాస్తుల పై నివేదిక తప్పనిసరిగా అందించాలన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కూడా గుర్తించి వాటిని ప్రభుత్వ పరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో ఏవైన సందేహాలుంటే ఆర్డిఓలను సంప్రదించాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవేలబుల్ స్కూల్ స్కీమ్ క్రింధ 1వ, 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు

హనుమకొండ, మే 31(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : 2025-26 సంవత్సరమునకు గాను బెస్ట్ అవేలబుల్ స్కూల్ స్కీమ్ పదకము క్రింధ 1వ తరగతి మరియు 5వ తరగతి లో అడ్మిషన్ కల్పించుటకు హనుమకొండ జిల్లాకు 1వ తరగతికి (87) సీట్లు మరియు 5వ తరగతికి (88) సీట్లు కేటాయించబడినవి. కావున షెడ్యూల్డ్ కులమునకు చెందిన విద్యార్థిని/ విద్యార్థులు దివి:02 జూన్ నుండి దరఖాస్తు చేసుకొనగలరు చివరి తేది: 16 సాయంత్రం 05బీ00 గం%××%ల లోపు సంబందిత %ూబొ% కార్యాలముట సమర్పించగలరు.

అర్హతలు:

1. కుటుంబములో ఒక విద్యార్థిని/ విద్యార్థి మాత్రమే ఈ పథకము క్రింధ అర్హులు
2. తల్లితండ్రుల వార్షిక ఆధాయము గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి రూ. 1,50,000/- లు , మరియు పట్టణ ప్రాంతానికి చెందిన వారికి 2,00,000/- లకు మించరాదు.

దరఖాస్తు తో జత చేయవలిసిన ధృవపత్రములు (జిరాక్స్ కాపీలు)

1. పుట్టిన తేది ధృవుకరణపత్రము . (మున్సిపాల్ కార్పొరేషన్/ మున్సిపాల్ బోర్డు/ మీసేవ గారి ద్వారా జారీ చేయబడినవి)
1వ తరగతి విద్యార్ధులు దివి: 01.06.2019 నుండి 31.05.2020 మధ్య జన్మించి ఉండవలెను)
5వ తరగతి విద్యార్థులు 4వ తరగతి బోనాఫైడ్ తో దివి: 01.06.2015 నుండి 31.05.2016 మధ్య జన్మించి ఉండవలెను.
2. రేషన్ కార్డు / ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ.
3. మీ-సేవా ద్వారా జారీ చేయబడిన కుల, ఆధాయ మరియు నివాస్ ధృవీకరణ పత్రాలు.
4. (03) పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు
5. పాటశాల నుండి గత సం%××% ము మార్కుల జాబితా జిరాక్స్ కాపీలు.
6. అన్నీ జిరాక్స్ పై గెజిటెడ్ అధికారిచే ధృవీకరణ సంతకము చేయించవలెను.

ఆసక్తి గల విద్యార్థిని/ విద్యార్థిలు సంబందిత సహాయ సాంఘిక సాంక్షేమ అధికారి (%ూబొ%) గారి కార్యాలయము హనుమకొండ /హసన్ పర్తి నుండి దరకాస్తు ఫారము పొంది, పూర్తి చేసిన దరకాస్తులను సంబంధిత సహాయ సాంఘిక సాంక్షేమ అధికారి (ఏఎస్‌డబల్యూఓ)గారి కార్యాలయము నందు దివి: 16.06.2025 సాయంత్రం 05బీ00 గం%××% లలోపు సమర్పించగలరు.

ధరఖాస్తులు లబించు కార్యాలయములు:

1. సహాయ సాంఘిక సాంక్షేమ అధికారి (%ూబొ%) కార్యాలయము హనుమకొండ.
Phone No: 9948866067, 7989135198.
2. సహాయ సాంఘిక సాంక్షేమ అధికారి ( ASWO ) కార్యాలయము హసన్ పర్తి .
Phone No: 9440615123, 7989725502.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**జూన్ 6నాటికి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కావాలి**
**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ, మే 31(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల ఎంపిక, పొజిషన్ సర్టిఫికెట్లు, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, టూబీహెచ్కె ఇళ్ళు, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకంపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, ఆయా మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి సంబంధించిన వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో మొదటి దశలో రూ. 50 వేలు, రూ.లక్ష లోపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను జూన్ 9 నాటికి పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మండల స్థాయిలో పూర్తి చేసిన తర్వాత ఆ జాబితాను సబ్సిడీ రుణాల మంజూరు నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి కి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి పైలెట్ గ్రామాలలో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణాల పనులను వేగంగా పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ పత్రాలు ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేస్తారని, లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 6 నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలన్నారు. జూన్ 9 నాటికి 100% నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అదనంగా బఫర్ లిస్టు సిద్ధం చేయాలన్నారు. జూన్ 6 తేదీ నాటికి పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలకు ముగ్గులు పోసి ప్రారంభించకపోతే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఏఈలు సమన్వయంతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ చివరి నాటికి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా అధికారులు



చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, నడికూడ తహసీల్దార్ రవీందర్ రెడ్డి ని ఆదేశించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియ ను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణానికి 1కోటి 54 లక్షల నిధులు మంజూరు



జన్నారం, మే 31(ప్రుదయం విలేకరి) జన్నారం మండలంలోని పొనకల్ -పుట్టిగూడ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే బొజ్జు ఇచ్చిన వాగ్దానం మేరకు 1కోటి 54 లక్షలు నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా పుట్టిగూడ, బాదంపెల్లి గ్రామస్తులు వెడ్మ బొజ్జు పటేల్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి సీతక్క, వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, సయ్యద్ ఇసాక్, మాజీ ఎంపీటీసీ లు కస్తూరి భూమన్న, దాముక కరుణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెడద సత్తయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదం రాకేష్, నాయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

సిరిసిల్ల, మే31ప్రుదయం (ప్రతినిధి): తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు మే 31న , బొప్పాపూర్, గ్రామ రైతు వేదికలో' రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్షల ఫలితాలను బట్టి పంటలకు ఎరువులను వాడడం వలన సాగు ఖర్చు తగ్గించడమే కాకుండా, చీడ పీడల ఉధృతిని బట్టి సరియైన మోతాదులో రసాయనిక మందులను వాడడం పై అవగాహన కల్పించారు.

# జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభించిన:

భద్రాచలం,మే31ప్రుదయం (ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యాలయం, ఏరియా వర్క్ షాప్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సింగరేణి సిఎండి బలరాం పాల్గొన్నారు.

# రాణి అహల్యాబాయి హెూల్కర్ జయంతి వేడుకలు

సంగారెడ్డి, మే31ప్రుదయం (ప్రతినిధి):మెదక్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పుణ్యశ్లోక లోకమాత రాణి అహల్యాబాయి హెూల్కర్ 300 జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పాల్గొని రాణి అహల్యాబాయి హెూల్కర్ చిత్రపటానికి పూలమాల వేసి వారు చేసిన రాజ్య పరిపాలన గుర్తుచేసుకున్నారు.

# లోకమాత అహల్యబాయి జయంతి ఉత్సవాలు

జహీరాబాద్, మే31ప్రుదయం (ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో టౌన్ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో లోకమాత అహల్యా భాయి హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాలలో భాగంగా జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన శోభయాత్ర కార్యక్రమం లో పాల్గొన ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ గారు. జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహ రెడ్డి వంగేటి ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీకి టాస్క్ ఫోర్స్ బృందాలు

ఆందోల్, మే31ప్రుదయం (ప్రతినిధి):జిల్లాలోని అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో టాస్క్ ఫోర్సు బృందాలు తనిఖీలు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 28 మండలాల్లో వ్యవసాయ, పోలీసు , రెవెన్యూ అధికారులతో కలిసి టాస్కోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో విత్తనాల కొరత లేదని పేర్కొన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు

**జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్**



లక్షెట్టిపేట, మే 31(ప్రుదయం ప్రతినిధి): యువత చెడు వ్యసనాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ అన్నారు. శనివారం వరల్డ్ యాంటీ టొబాకో డే సందర్భంగా కోర్టు ఉద్యోగులతో ప్రమాణం చేయించి మాట్లాడుతూ...పొగాకు జీవితాలను నాశనం చేస్తుందన్నారు. పొగాకు వ్యసనానికి గురైతే అది క్యాన్సర్ కు దారి తీస్తుందని, తద్వారా ఆర్థికంగా శారీరకంగా నష్టపోతామని ఆయన వివరించారు. అనంతరం మోదేల గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ...రాజీమార్గమే రాజమార్గమని క్షణికావేశంతో చేసిన తప్పులను సరిదిద్దుకొని కోర్టు కేసుల నుండి విముక్తి పొందాలన్నారు జూన్ 14న ఏర్పాటు చేయనున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, జనరల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, సత్యం, స్థానిక ఎస్ ఐ సురేష్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, అక్కల శ్రీధర్, రవీందర్, పద్మ, రెడ్డి మల్ల ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

# కౌకుంట్లలో గుర్తు తెలియని వృద్ధురాలు..!

దేవరకద్ర, మే31ప్రుదయం (ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం కేంద్రంలో అడవి ప్రాంతంలో గల పిల్లిగుండ్ల ప్రాంతంలో గత రెండు రోజుల నుంచి ఓ గుర్తుతెలియని వృద్ధురాలు స్థావరం ఏర్పరుచుకుని ఉంది. అటుగా వెళ్లిన వ్యవసాయదారులు వృద్ధురాలను గుర్తించి తాగునీరు అందించారు. వృద్ధురాలను ఎవరికైనా గుర్తిస్తే వారి బంధువులకు సమాచారం అందించగలరు.

# వడ్డేమాన్ లో శనేశ్వర స్వామికి తిలతైలా అభిషేక పూజలు



నాగర్ కర్నూల్ మే 31(వుదయం ప్రతినిధి) శ్రీ విశ్వవసు సంవత్సరం జేష్ఠ మాసం శుక్ల పంచమి శనివారం నాడు జిల్లా లోని బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక, అర్చన ప్రత్యేక పూజలు, అభిషేకలువైభవంగా జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటున్నది అన్నారు.ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య, వీర శేఖర్,శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసమే శిక్షణ తరగతులు



జన్నారం, మే 31(వుదయం విలేకరి) విద్యార్థులలో సృజనాత్మకత వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసమే సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నామని ఇషిక సంస్థ డైరెక్టర్ పంచేర్పుల రఘు వర్మ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ జన్నారం పట్టణంలో 2024 నవంబర్ లో స్థాపించబడి ఎంతోమంది విద్యార్థులకు కంప్యూటర్ కోర్స్, సైన్స్ ఫేర్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు, ట్రెజర్ హంట్ లాంటి వాటిలో శిక్షణ ను ఇస్తున్నామన్నారు.అలాగే శిక్షణ ముగిశాక ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించబడతాయని ఇప్పటివరకు 16 మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మా సంస్థ ద్వారా లభించాయని పేర్కొన్నారు.విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం గత ఐదు రోజులుగా వివిధ అంశాలలో పోటీలు నిర్వహించగా బాలురతో సమానంగా బాలికలు పోటీ పడ్డారని చివరకు గెలుపు పొందిన బాలుర జట్టు కు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను అందజేశామన్నారు.ఆసక్తిగల వారు ఇతర వివరాలకు %వంష్ట్రఅనిఫ్జూ.శీఅశ్రీఅఅవ% వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకుని %×ూూ% సర్టిఫికేట్తో శిక్షణ పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఇషిక సంస్థ సభ్యులు,విద్యార్థులు,ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కళల్లో ప్రావీణ్యం సాధించాలి,

**-రత్నగిరి ఫౌండేషన్ శిక్షణా తరగతులకు ప్రశంస,**
**-జానపద, శాస్త్రీయ నృత్యాల్లో విద్యార్థులు రాణించాలి,**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



కొల్లాపూర్ మే 31(వుదయం ప్రతినిధి) పట్టణంలోని మినీ స్టేడియంలో ఇండోర్ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు, వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు చదువుతోపాటు కలల పట్ల అవగాహన పెంచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సాంస్కృతిక కళా శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు.మే 18న ప్రారంభమైన కళాశిక్షణా తరగతుల్లో వివిధ కళాల విద్యార్థులు ప్రావీణ్యం పొందిన పేరిణి, బోనాల కోలాటం, కర్ణాటక సంగీతం, పెయింటింగ్, ఫోక్ డాన్స్ ప్రదర్శనలను కలెక్టర్ బాదావత్ సంతోష్ తిలకించారు. హైదరాబాద్ రవీంద్ర భారతి భాషా సంస్కృతిక శాఖ నుంచి వచ్చి శిక్షణ ఇస్తున్న ట్రైనర్స్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ....... విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళల్లో ప్రావీణ్యం పొందినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడంతోపాటు మంచి కీర్తి ప్రతిష్టలు తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రాంతానికి తీసుకువచ్చిన వారు అవుతారని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కొల్లాపూర్ నియోజక వర్గానికి సంబంధించిన దాదాపుగా ప్రతిరోజు 300 మంది విద్యార్థులు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు వివిధ కళల్లో ప్రావీణ్యం పొందడం వేసవి సెలవులను వృధా చేయకుండా ఇష్టమైన కళల్లో ప్రావీణ్యం పొందడంతో పాటు జీవితంలో మనోధైర్యాన్ని సంపాదించుకునేందుకు ఇలాంటి సాంస్కృతిక కళా శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితాలలో విజయానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతారని, భారతీయ విశిష్ట సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిస్తూ జానపద, శాస్త్రీయ నృత్యాలలో విద్యార్థులు రాణించాలని కలెక్టర్ కోరారు. ఇంత మంచి కార్యక్రమాన్ని రత్నగిరి ఫౌండేషన్ ద్వారా చేపట్టడం చాలా సంతోషమని రత్నగిరి ఫౌండేషన్ నిర్వాహకులను కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.కొల్లాపూర్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్వాల్ అర్జున్ గౌడ్, ఇండోర్ స్టేడియం యందు వాటర్ లీకేజీ గోడలకు రూటు లీకేజీలను మరమ్మతులను చేయించుటకు కలెక్టర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది, వీటికి కలెక్టర్ తక్షణమే అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు..కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, కొల్లాపూర్ తాహసిల్దార్, రత్నగిరి ఫౌండేషన్ కో కన్వీనర్ ధర్మ తేజ, తదితరులు ఉన్నారు.

# ఒకే భూమి, ఒకే ఆరోగ్యం నినాదం తో ఆయుష్ అవగాహన సదస్సులు



నాగర్ కర్నూల్ మే 31(వుదయం ప్రతినిధి) ప్రస్తుత సాంకేతిక వైద్య విధానం కనుగొనకముందే మన పూర్వీకులు దాదాపు 5వేల సం. క్రితమే మన ఆరోగ్యం పట్ల ఎలా మెలగాలో సూచిస్తూ ప్రకృతి వైద్యం, ధ్యానం ,యోగ వంటి చికిత్సలు నిర్వహించారని అలాంటివి ప్రస్తుత సాంకేతిక వైద్యం వల్ల మరుగున పడిన యోగాసనాలు,కరోనా వంటి మహమ్మారి నుండి కాపాడింది మన దేశీయ వైద్యం అని జిల్లా ఆస్పత్రి యునాని వైద్యులు డాక్టర్ షాబజ్ మాలిక్ తెలిపారు మరుగున పడ్డ యోగ సాధన పట్ల ప్రజల్లో అవగాహన కలిగించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జూన్ 21 జరిగే అంతర్జాతీయ యోగా డే ఒకే భూమి ఒకే ఆరోగ్యంఅనే నినాదంతో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యోగ దశాబ్ది ఉచ్చవాలు నిర్వహిస్తుందని డాక్టర్ షాబజ్ మాలిక్ తెలిపారు అందులో భాగంగా మే 27 నుండి జూన్ 21 వరకు జిల్లా లోనీ ఆయుష్ ఆరోగ్య మందిర్ ల ఆధ్వర్యంలో ప్రజల్లో వివిధ రూపాల్లో యోగ వల్ల కలిగే ఆరోగ్య లాభాలు,పట్ల అవగాహన కల్పిస్తు జూన్ 21 జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేందుకు వివిధ పాఠశాల విద్యార్థుల కు, గ్రామపంచాయతీ మున్సిపాలిటీ వంటి జనసమూహాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమం లో ఫార్మాసిస్ట్ మురళి కృష్ణ గౌడ్, యోగ శిక్షకులు సాగర్ , రవీందర్, అంజలి,ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన

**దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి**



మే 31 దమ్మపేట, (వుదయం ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండిగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలిసిన దమ్మపేట నూతన తహసీల్దార్ భగవాన్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో పనులు చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, ఎర్రా వసంతం, కాసాని నాగ ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చండి



మరికల్ మండల కేంద్ర పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో శనివారం జెడ్ పి హెచ్ స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ గౌడ్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో తమ తమ పిల్లల్ని చేర్చాలని ఆయన కోరారు ప్రతి ఇంటికి తిరిగి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు నచ్చజెప్పి ఎక్కువ ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ఆయన సూచించారు ప్రైవేటు పాఠశాలకు దీటుగా నాణ్యతమైన విద్య అందిస్తామని ఆయన కోరారు అందుకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# టైగర్ రిజర్వును సందర్శించిన పిపి




జన్నారం, మే 31(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని ఇంధనపల్లి అటవీ రేంజ్ లో ఉన్న వివిధ పర్యాటక ప్రాంతాలను లక్సెట్టిపేట్ కు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొట్టే అజయ్ సందర్శించారు.శనివారం రోజున ఉదయం ఆయన ఆ రేంజ్ పరిధిలోని భర్తన్ పేట వాచ్ టవర్, మైసమ్మ కుంట, గనిశెట్టి కుంట తదితర ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ ఆయనకు అడవిలో వన్యప్రాణుల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు,తదితర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా హీరో కృష్ణ జయంతి వేడుకలు



మరికల్ మండల మే 31(వుదయం విలేకరి) కేంద్రంలో శనివారం హీరో సూపర్ స్టార్ నటశేఖరుడు కృష్ణ జయంతి వేడుకలు ఇందిరాగాంధీ చౌరస్తా కేక్ కట్ చేశారు దగ్గర ఘనంగా జరుపుకున్నారు ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన అభిమానులు సాకలి బుచ్చన్న సూరిటీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఆయన ఎన్నో మంచి ప్రజలకు ఉపయోగపడే అల్లూరి సీతారామరాజు తోపాటు చాలా సినిమాలు తీశాడని ప్రజలకు ఉపయోగపడే సినిమాలు తీశాడని ఆయన అన్నారు రోగులకు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు తిరుపతయ్య విలేఖరి దామోదర్ రెడ్డి సీమ శ్రీనివాసులు కే రాజు రాములు ఎండి ఖాదర్ తో పాటు ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కళేబరాలకు తరలిస్తున్న మూగజీవాలు పట్టివేత వెల్దండ



మే 31 (వు దయం ప్రతినిధి) మండల లోని కొట్ర గేటు వద్ద హైదరాబాద్ కు కళేబరాలకు భారీ వాహనం ద్వారా అక్రమంగా తరలి స్తున్న 68 మూగజీవాలను వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్న నేపథ్యంలో శనివారం శ్రీకాకుళం నుండి హైదరాబాద్ భారీ వాహనంలో తరలిస్తున్న వాహనాన్ని అదుపులోనికి తీసుకొని వాహనంలో ఉన్న మూగ జీవాలను గురు నానక్ గోశాలకు తరలించారు ఎస్సై కురుమూర్తి, హెడ్ కానిస్టేబుల్ రవి, పశు వైద్యాధికారి శ్యాంసుందర్, నరేష్ తదితరులు ఉన్నారు

# మధిర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ జన్మదిన వేడుకలు



మధిర మే 31 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ జన్మదిన వేడుకలు మధిరలో ఘనంగా నిర్వహించడం జరిగినది. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల మరియు టౌన్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం ప్రభుత్వ హాస్పటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం జరిగినది. మెయిన్ రోడ్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం నందు తాత మధుపేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ మరియు రూరల్ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరావు, రావూరి శ్రీనివాసరావు,మధిర మున్సిపల్ మాజీ చైర్మన్ మొండితోక లత జయకర్,మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్,సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరావు,మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, చారు గుండ్ల నరసింహమూర్తి, గద్దల స్వామి, కొత్తపల్లి నరసింహారావు, షేక్ ఖాదర్,నాగులవంచ రామారావు, గూగుల్ కృష్ణ,ఈదర రాజశేఖర్,ముత్తారపు గోపి,అద్దంకి నాగరాజు,కిష్టా కృష్ణ,కుర్ర గోపాలరావు, రేళ్ళ గోపాలకృష్ణ, యరదేశి మల్లికార్జున్, రెడపంగి ఆదాం, బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు స్థానం కల్పించాలి

**లంబాడీలను మోసగించిన కాంగ్రెస్ ను వదలం**
**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గుగులోతు రాజు నాయక్**



హుస్నాబాద్ మే :31 (వుదయం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నేడు హుస్నాబాద్ లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గుగులోతు రాజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 10% ఉన్న లంబాడి సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకుగానే చూస్తుందని, ప్రజా పాలన ముసుగులో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తుందని, కానీ ఇప్పటివరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవగా, గిరిజనులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా మా జాతిని పూర్తిగా విస్మరిస్తున్నారు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లో 45% లంబాడి, గిరిజనులే ఉన్నారని వారి ఓట్లతోనే నేడు సీఎం సీటు మీద కూర్చున్నారని, కృతజ్ఞత భావం లేకుండా మా జాతిని కించపరుస్తూ, కనీసం ప్రభుత్వంలో ఏ ఒక్క నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా కూడా అవమాన పరుస్తున్నారు పదవులు అన్ని రేవంత్ రెడ్డి సామాజిక వర్గానికి కట్టబెడుతున్నారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు అనేక హామీలు ఇచ్చి నేడు ఆ హామీలను అమలు చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలందరినీ మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.ఏఐసీసీ అధినేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ, తక్షణమే రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి లంబాడీలకు ఇస్తే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు.త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు మంత్రి పదివి ఇవ్వకుంటే.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామా గ్రామాల, తండాలలో కాంగ్రెస్ మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేలను ప్రజా ప్రతినిధులను అడుగు పెట్టబోనివ్వమన్నారు. గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తండా తండాలు తిరిగి గిరిజన జాతిని మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేయొద్దని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించి ఆ పార్టీ అభ్యర్థులను ఓడిస్తామని హెచ్చరించారు. ఈ గిరిజన సంఘాల సమావేశంలో భీమదేవరపల్లి మాజీ జెడ్పిటిసి మాలోతు రామచంద్రనాయక్ , లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సత్యం నాయక్, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు భూక్యా కృష్ణ నాయక్ , లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య మోతిలాల్ నాయక్, హుస్నాబాద్ గిరిజన సంఘాల కోఆర్డినేటర్ భూక్యా తిరుపతి నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి,

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మే 31(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి హాజరుకానున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... జూన్ 2న పరేడ్ గ్రౌండ్లో అవతరణ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి,నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ ముఖ్యఅతిథి ప్రసంగించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా విజయవంతంగా నిర్వహించేందుకు పలు శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించామని సీపీవో స్పీచ్కు సంబంధించిన వాటిని చూడాలన్నారు. డీఈవో ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, మైక్ ఇతర సదుపాయాలు డీపీఆర్వో నిర్వహించాలన్నారు. డీఎంహెచ్వో వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అగ్నిమాపక, ఇతర సేవలను అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.

# సిమెంట్ మరియు మట్టి ఇటుకల తయారీ యూనిట్లు,

-తక్కువ పెట్టుబడితో నిలకడైన ఆదాయం,
-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



కొల్లాపూర్ మే 31(వుదయం ప్రతినిధి) పట్టణ సమీపంలోని సిమెంటు మరియు మట్టి ఇటుకల తయారీ యూనిట్లను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ శనివారం సందర్శించి ఇటికల యూనిట్ల ద్వారా వస్తున్న ఆదాయంపై ఆరా తీశారు. కొల్లాపూర్ కు చెందిన గోపాల్ సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రాన్ని, కురుమయ్య తయారు చేస్తున్న మట్టి ఇటుకల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ జరుగుతున్న ఇటుకల ప్రక్రియలను పరిశీలించారు.ఈ సందర్భంగా యజమానులతో కలెక్టర్ మాట్లాడుతూ... ఇటుకల తయారీ భవన నిర్మాణానికి మూల సదుపాయం కలిగించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు . ఈ యూనిట్లు స్థాపన ద్వారా ప్రజల కు స్వయం ఉపాధి కల్పించబడుతుదని . తక్కువ పెట్టుబడి పెట్టి ప్రారంభించదగిన వ్యాపారాల్లో ఇది ఒకటి, సుస్థిరంగా నడిపితే ఆదాయ మార్గంగా మారడంతో పాటు సామాజికంగా కూడా ఉపయోగపడుతుదని. ఈ తరహా యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనేక విధాలుగా ప్రోత్సాహం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాల ప్రోత్సాహంతో రుణ సౌకర్యాలు, సబ్సిడీలు లభిస్తున్నాయి. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, యువత పారిశ్రామిక రంగంలోకి అడుగుపెడితే, ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు. కలెక్టర్ తన పరిశీలనలో, ఇటుకల నాణ్యత, తయారీలో ఉపయోగించే పద్ధతులు, మరియురోజుకు తయారు చేసే ఇటికలు పనిచేస్తున్న కార్మికులు, ఖర్చు వస్తున్న లాభాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు ఎంతమందికి ఉపాధి ఇస్తున్నారని నెలలు ఎన్ని ఇటికలు తయారు చేస్తారు అని కలెక్టర్ ఆరా తీశారు. ఇటుకల తయారీలో లాభదాయకంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కు యజమానులు వివరించారు.
కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి అమరేందర్, , కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, కొల్లాపూర్ తాహసిల్దార్, తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభం




పెద్దపల్లి జిల్లా, మే 31 (వుదయం) ప్రతినిధి: శ్రీరాంపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే పాఠ్య పుస్తకాలు విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ రోజు శ్రీరాంపూర్ మండల విద్యా వనరుల కేంద్రం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల సరఫరా ప్రారంభమైందని ఆయన వివరించారు. ఇప్పటికే నోటు పుస్తకాలు కూడా ప్రతి పాఠశాలకీ అందించబడ్డాయని తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, పాఠశాలల వసతుల పెంపుదల కోసం అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై, పాఠ్య పుస్తకాల పంపిణీ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆసుపత్రి తరలింపు పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

**-కలెక్టర్ కార్యాలయ నిర్మాణానికి ఇంకా ఎన్నేళ్లు...?**
**-బిజెపి సీనియర్ నాయకులు నాగురావ్ నామాజీ**




నారాయణపేటటౌన్ మే31(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు పై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు నామాజీ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా నారాయణపేట పాలన అస్తవ్యస్తంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైపోతున్న నారాయణపేట ను పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాసుపత్రిలో పూర్తి సౌకర్యాలు కల్పించడంలో సైతం విఫలమైందని ఆసుపత్రి తరలింపు విషయంపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాని హెచ్చరించారు.సొంత జిల్లా అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నారాయణపేట ఏమాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో మంజూరి చేసిన సైనిక్ స్కూల్ కు ఇప్పటివరకు స్థలం కూడా చూపించలేని దౌర్భాగ్య పరిస్థితిలో నారాయణపేట కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆయన విమర్శించారు. అస్తవ్యస్తమైన రోడ్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి కలెక్టర్ నూతన భవన కార్యాలయ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులపై పరిశీలన కూడా కొనసాగించడం లేదని ఆయన విమర్శించారు. పాలిటెక్నిక్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక అతిథి గృహం కూడా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నారాయణపేట అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నారాయణపేట బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, సాయిబన్నలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల చట్టం గూర్చి తెలిపే వాల్ పోస్టర్లను, ర్యాంప్ లను ప్రతి పోలీస్ స్టేషన్ లలో ఏర్పాటుకు కృషి చేస్తా.. ఏ.సీ.పి నందిరామ్ నాయక్



వరంగల్ ఈస్ట్ మే 31(వు దయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. నందిరామ్ నాయక్ నీ దివ్యాంగ నాయకులు కలిసి ఈ క్రింది దివ్యాంగుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దివ్యాంగులపై దాడులు, దౌర్జన్యాలు, అవమానాలు, భూ అక్రమలు, అక్రమ కేసులు వంటివి కొన్నిచోట్ల జరుగుతున్నాయి ఇలాంటివి జరిగినప్పుడు 2016 దివ్యాంగుల చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, దానిలో జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని, దివ్యాంగుల చట్టం గూర్చి తెలిపే వాల్ పోస్టర్ బోర్డులను ప్రతి పోలీస్ స్టేషన్ లలో ఏర్పాటు చేయాలి, మరియు పోలీస్ స్టేషన్ లలో వీల్ చైర్ లోపలికి పోయే విధంగా రాంపులను ఏర్పాటు చేయాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారైనా దివ్యాంగుల సమస్యలపై పోలీస్ కమిషనరేట్ లో ప్రత్యేక గ్రీవెన్స్ ను ఏర్పాటు చేయాలని మనవి చేయడం జరిగింది. ఈ సమస్యలపై ఏసిపి నందిరామ్ నాయక్ వెంటనే స్పందించి ఏసిపి ఆఫీసులోనే మొదట 2016 - దివ్యాంగుల చట్టం గూర్చి తెలిపే బోర్డును ఏర్పాటు చేయాలని,2016 - దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిషనరేట్ లో దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు గూర్చి సిపి గారి దృష్టికి తీసుకెళ్తానని తన పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లలో దివ్యాంగులకు ఏ సమస్యలు ఉన్న వాటిని నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ , ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కార్యవర్గ సభ్యులు చెన్నూరి మహేష్, వేల్పుల ప్రభాకర్, మండల అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జూన్ 3 నుంచి 10వ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు,

**-జిల్లా కేంద్రంలో ఒక పరీక్ష కేంద్రం**
**-డీఈఓ రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్ మే 31(వుదయం ప్రతినిధి) జూన్ 3 నుంచి 11 వరకు పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని జిల్లా వ్యాప్తంగా 332 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా, జిల్లా కేంద్రంలోనే ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో వివిధ సబ్జెక్టుల ఫలితాల్లో తప్పిన 332 మంది విద్యార్థులకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి జూన్ 11వ తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో నిర్వహించనున్నామని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. మొత్తం 332 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 212 మంది బాలురు, 120 మంది బాలికలు. ఈ పరీక్షల కోసం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో 1 కేంద్రాన్ని ఏర్పాటు చేశామని డిఇఓ తెలిపారు. హాల్ టికెట్లను ఇప్పటికే విడుదల చేశామని, విద్యార్థులు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి తీసుకొని విద్యార్థులు పరీక్షల సమయాన్ని కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కేవలం 5 నిమిషాల ఆలస్య సమయానికి మాత్రమే అనుమతిస్తారని ఆ తర్వాత అనుమతించవని డిఇఓ తెలిపారు.ప్రధానోపాధ్యాయులు, ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు విధిగా సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఇఓ రమేష్ కుమార్ ఆ ప్రకటనలో సూచించారు.

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న

**మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు**



మే 31 ములకలపల్లి, (వుదయం ప్రతినిధి): శ్రీశ్రీశ్రీ జానకి సమేత కోదండ రామచంద్ర స్వామి లక్ష్మణ ఆంజనేయ స్వామి ముత్యాలమ్మ అమ్మవారు బొడ్రాయి పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ములకలపల్లి మండలం నర్సాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ జానకి సమేత కోదండ రామచంద్ర స్వామి లక్ష్మణ ఆంజనేయ స్వామి ముత్యాలమ్మ అమ్మవారు బొడ్రాయి పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యర్రగొర్ల రామారావు, గుంటూరు సాయి కుమార్, గ్రామస్తులు తతిదరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన గ్రామ పార్టీ అధ్యక్షుడు నవీన్ గౌడ్.



ఖానాపురం మే 31 (వుదయం ప్రతినిధి) మండలంలోని మంగళవారిపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ సలహా సూచన ప్రకారం గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ గౌడ్ లబ్ధిదారుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమా నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యుగంధర్, మాజీ ఎంపిటిసి మూడు పుల్ సింగ్, నాయకులు పులిగిల్ల నాగరాజు, మచ్చ వెంకన్న, ఎర్ర స్వామిదాస్, రాగం మల్లేష్, ఎద్దు కుమారస్వామి, మక్క చిన్నవెంకన్న, బొమ్మగాని శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో ప్రజ్ఞ సమ్మర్ క్యాంప్.



నర్సంపేట మే 31 (వుదయం ప్రతినిది) నర్సంపేట పట్టణంలో వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజ్ఞ సమ్మర్ క్యాంప్ జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 25 మంది పిల్లలు నైతిక విలువలతో కూడిన విద్యను మరియు శ్లోకాలను నేర్చుకున్నట్టు అధ్యక్షులు ఎ%శీ% వి కృష్ణారావు, కార్యదర్శి రేణుక కార్యవర్గ సభ్యులు సట్ల వీరయ్య లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి పది గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో ఆధ్యాత్మిక భావన పెంపొందించాలని ఆశిస్తూ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో ప్రారంభించిన సమ్మర్ క్యాంపు జూన్ 2న ముగుస్తుందని వికాస్ తరంగణి అధ్యక్షులు ఎ%శీ% వి కృష్ణారావు తెలియజేసినారు.

## గురుకులాల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్ ఇవ్వాలి




మరికల్ మండల మే 31 (వుదయం ప్రతినిది) కేంద్రంలోని శనివారం సిపిఐ నారాయణపేట జిల్లా అధ్యక్షులు పి వెంకటేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు గురుకులాలో దరఖాస్తు చేనుకున్న ప్రతి ఒక్కరికి గురుకులాలలో సీట్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు గురుకుల సొసైటీ సాంఘిక సంక్షేమ శాఖ కస్తూర్బా గాంధీ మాడల్ హైస్కూల్లో ఇంటర్ మీడియట్ డిగ్రీ కళాశాలల దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వ గురుకులాల్లో సీట్ ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు వెంటనే స్పందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ హాస్టల్ పాఠశాలలో సీటు వచ్చేలా అధికారులు సహకరించాలని ఆయన కోరారు

## పంచాయతీ కార్యదర్శుల డైరీ ఆవిష్కరణ



జన్నారం, మే 31(వుదయం విలేకరి) పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం డైరీ ని ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఆవిష్కరించారు.శనివారం రోజున స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి డైరీ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం అనంతరం గ్రామపంచాయతీ లోని పూర్తి బాధ్యతలను నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని,పంచాయతీ కార్యదర్శుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ జలంధర్, పంచాయతీ కార్యదర్శుల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, జిల్లా నాయకులు మధు,మండల అధ్యక్షులు విశ్వ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి జంగు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపులలో... వారికే తెలియకుండా వారి డబ్బులు స్వాహా చేసిన సీసీ....

**బ్యాంకు నుంచి ఎనిమిది లక్షల కట్టాలంటూ నోటీసు రావడంతో అయోమయంలో పడ్డ డ్వాక్రా గిరిజన మహిళలు....**
**సుమారు 40 గ్రూపులు పైనే అవకతవకులు జరిగాయని గుర్తించిన అధికారులు.....**
**విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు...**



మే 31(వుదయం ప్రతినిధి): ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తమ న్యాయం చేయాలని కోరిన భక్తుల నగరకు చెందిన డ్వాక్రా సంఘం మహిళ బాధితులు. పేద మహిళలందరూ తమ కాళ్ళపై తాము బతకాలని తమ పిల్లలు తమ కుటుంబ సభ్యులు అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు మహిళలు ముందడుగు వేసేందుకు వారిలో చైతన్యం పెంచడానికి ప్రభుత్వం సహకారం అందిస్తూ డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేస్తూ ఉంది దీంతోపాటు స్త్రీనిధి ద్వారా కూడా రుణాలు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందజేస్తుంది ఈ నేపథ్యంలో ఐకెపి కార్యాలయంలో పనిచేసే ఓ అధికారి తన చేతివాటం చూపిస్తూ కొన్ని సంఘాలలో వారికి తెలియకుండానే డబ్బులను స్వాహా చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.దీంతోపాటు డ్వాక్రా సంఘాలలో పనిచేసే కొంతమంది మహిళ నాయకురాలు లు కూడా సంఘాలలో డబ్బులను స్వాహా చేసినట్లు తెలుసుకొని కార్యాలయం ముందు ధర్నా చేసి ఆందోళన చేపట్టారు కొంతమంది మహిళలు. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి మహిళలందరికీ రావలసిన డబ్బులు రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు ఈ క్రమంలో పలువురు డ్వాక్రా మహిళలు, గిరిజన డోక్రా సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తమ సమస్యను తీసుకుని వెళ్లారు.సమస్యలతో కూడిన వినతి పత్రాన అందజేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం బత్తుల నగర్ గ్రామస్తులు తమకు తెలియకుండానే ఐకెపి కార్యాలయంలో పనిచేసే సీసీ రాంబాబు అనే వ్యక్తి తమను మోసం చేసి గ్రూపులో డబ్బులు తీసుకున్నట్లుగా తమకు తెలియకుండానే ఈ సంఘటన జరిగినట్లుగా బ్యాంకు నుండి ఎనిమిది లక్షల కట్టాలని నోటీసు రావడంతో తాము ఆందోళన చెంది విషయం తెలుసుకుంటే అతను తీసుకున్నట్లుగా ఇస్తానని మాయ మాటలు చెబుతూ తప్పించుకుంటున్నాడని తమ డబ్బులు ఇప్పించాలని న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.వివరాలు సేకరించి బాధిత మహిళల డబ్బులను మోసం చేసి తీసుకున్న అధికారి వివరాలు సేకరించి తక్షణం ఉన్నతాధికారితో మాట్లాడి తమ ఒక న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.గిరిజన డ్వాక్రా మహిళలను మోసం చేసిన అధికారిపై చర్యలు వెంటనే తీసుకోవాలని తమకు జరిగిన మోసం మరొకరికి జరగకుండా ఇటువంటి సంఘటన పునరావతం కాకుండా చూడాలని కోరిన పలువురు స్థానికులు.

# జులై చివరి నాటికీ ఉన్న సంఖ్య ఆధారంగా వర్క్ అడ్జస్ట్మెంట్ చేయండి.

**పీ ఆర్ టి యు తెలంగాణ డిమాండ్...**



నాగర్ కర్నూల్ మే 31(వుదయం ప్రతినిధి) 2015 నాటి అసంబద్ధమైన రేషనలైజేషన్ నిబంధనలు పాటించటం వలన ఉపాధ్యాయులలో గందరగోళం నెలకొని ఉంది..ప్రభుత్వమిచ్చిన రేషనలైజేషన్ నిబంధనలు ప్రాథమిక విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని జిల్లా %ూ=ుఖ% తెలంగాణ అధ్యక్షులు లక్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్.. సాయి రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామ కృష్ణ గౌడ్ ఆవేదన వ్యక్తము చేశారు.60 మంది పిల్లల వరకు 2 టీచర్లు అని నిబంధనలు విధించడం పూర్తి అసమంజసం గా ఉందన్నారు. సంఖ్య తో సంబంధం లేకుండాతరగతి కి ఒక ఉపాధ్యా యున్ని నియమించాలన్నారు.. లేదా 30 వరకు ముగ్గురు టీచర్లు, 30 సంఖ్య దాటితే ఐదుగురు టీచర్లు ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఉండాలన్నారు. అప్పుడే ప్రాథమిక విద్యావ్యవస్థ పటిష్టమై, ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అదే విదంగా ఉన్నత పాఠశాల లలో %ఖీూజ% ఉన్న వారి స్థానం లో సంబందిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్మెంట్ కింద నియమించాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ఎస్జీటీ పోస్టు %నవీ% గా అప్గ్రేడ్ చేయాలన్నారు ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఏర్పాటు చేసి ఆ సంఖ్యను కూడా సర్దుబాటు నిబంధనలోకి పరిగణలోకి తీసుకోవాలి ప్రభుత్వ పాఠశాలలో తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఈ సంవత్సరం వేసవి సెలవుల్లో కూడా %ూవీ% మీటింగ్లు పెట్టి, విద్యార్థుల తల్లిదండ్రులతో సంప్రదిస్తూ ప్రభుత్వ పాఠశాల యొక్క విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తుండడం జరిగింది, దాని యొక్క రిజల్ట్ జూన్ / జులై మాసం చివరి వరకు సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ప్రకటించిన బడిబాటను ప్రస్తుతం నడుస్తున్న తల్లిదండ్రుల మోటివేషన్ను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా గత సంవత్సరం విద్యార్థుల సంఖ్యను ఆధారంగా ఆగమేఘాల మీద రేషన్లైజేషన్ ప్రకటించడం ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేయడమే అవుతుంది. అదేవిదంగా ప్రభుత్వ షెడ్యూల్ తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులంతా సెలవుల్లో కూడా ముందస్తుగా బడిబాట నిర్వహిస్తున్నారు.బడిబాట పూర్తయ్యే నాటికి ఈసారి కచ్చితంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. జులై చివరి నాటికీ సర్దు బాటు చేస్తే మంచిదన్నారు..మూత పడిన స్కూల్ లు ఈ సంవత్సర%శీ% తెరవాలి . అదే విదంగా గత సంవత్సర శీ జిల్లాలో అనేక పాఠ శాల లకు ప్రధానోపాధ్యాయులను డిప్యుటే షన్ ఇవ్వటం జరిగినదని, వాటిని తక్షణమే రద్దు చేయాలన్నారు..గత సంవత్సర%శీ% ఉపాధ్యాయ వర్క్ అడ్జస్ట్మెంట్ అసంబద్దంగా ను , కొందరు మండల విద్యధికారులు వారి ఇష్టం ఉన్న విదంగా జూనియర్, సీనియర్ చూడకుండా చేయటం జరిగింది కావున ఈ సారి గతంలో జరిగిన తప్పులను ఈ సారి చేయరాదు...

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం: ముఖ్య ఉద్దేశాలు రాష్ట్ర గర్వాన్ని పునఃప్రతిష్టించడం



పెద్దపల్లి జిల్లా, మే 31 (వుదయం) ప్రతినిధి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2న ప్రతి ప్రాంతంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాల్వ శ్రీరాములు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగనున్న వేడుకల్లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఉద్దేశం రాష్ట్రం సాధించిన విజయాలను, తెలంగాణ ప్రత్యేకతను, సంస్కృతిని, స్థానిక భాషను, ఆచారాలను మరింత ప్రోత్సహించడం. ఆవిర్భావ దినోత్సవం రాష్ట్రాన్ని ఏర్పరచిన ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేస్తుంది. ముఖ్యంగా, ఈ వేడుకల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యత, సమానత్వం, అభివృద్ధి పట్ల నిబద్ధతను మరింత పెంచడం లక్ష్యంగా ఉంది. ఈ సందర్భంగా కల్వ శ్రీరాములు మండలంలో పల్లెల్లో కోడి పందాల నిర్వహణ కూడా ప్రజల ఆసక్తిని పెంచుతోంది. పండుగ వేళల్లో కోడి పందాలు వేరు చూపిస్తాయని, ఇది తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో సాధారణంగా జరిగే సాంస్కృతిక విశేషం. కొన్ని గ్రామాల్లో కోడి పందాలు జరగడం, ప్రజలు పెద్ద సంఖ్యలో వీటికి రావడం, ఆ ప్రాంతపు ఉత్సాహాన్ని, సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబింబిస్తాయి. అయితే, పోలీసులు, అధికారులు కోడి పందాలకు సంబంధించి చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కోడిపందాలు అనేది చట్టపరంగా నిషేధించబడిన ఆట అయినప్పటికీ, పండుగ సందర్భంలో కొన్నిచోట్ల కోడి పందాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు ప్రజలకు కోడి పందాలను నిరుత్సాహపెట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పల్లెల్లో జరిగే ఈ ఆటలపై పోలీసులు దృష్టి పెట్టి, అవి జరుగకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటున్నారని తెలిసింది. కావున, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర సాధన విజయాల ప్రదర్శనతో పాటు, కొన్ని గ్రామీణ సాంప్రదాయ కార్యకలాపాల ఉత్సాహాన్ని కూడా సూచిస్తోంది. అయినప్పటికీ, కోడి పందాల వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలను అధికారులు అడ్డుకుంటున్నారని స్పష్టమవుతోంది.

# వరంగల్ కు తరలిన జిల్లా ఎమ్మార్పీఎస్ నేతలు

## –మందకృష్ణ మాదిగకు స్వాగతం తెలిపేందుకు వెళ్లిన జిల్లా ఎమ్మార్పీఎస్ నేతలు



జగిత్యాల మే 31(వుదయం విలేఖరి):ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకొని శనివారం ఢిల్లీ నుండి వరంగల్ వస్తున్న సందర్భంగ స్వాగతం పలికి అభినందనలు తెలిపేందుకు జగిత్యాల ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారం,సురుగు శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,రాష్ట్ర మహిళా నాయకురాలు శనిగారపు కాంత, ఉపాధ్యాక్షులు బోనగిరి కిషన్, జిల్లా నాయకులు నక్క సతీష్, బొల్లె అనిల్, నియోజకవర్గ కో ఇన్చార్జ్ సునీల్,రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్,బాబురావు నరసయ్య,పాలెపు బాలరాజు, నాయకులు దుమల రాజ్ కుమార్, పవన్,రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్,బిరుదుల గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 3 నుండి రెవెన్యూ సదస్సులు

వెల్దండ మే 31 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూభారతి కార్యక్రమం పై రైతుల సమస్యల పరిష్కారానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈనెల 3 నుండి 12 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు వరకు నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాలని తాసిల్దార్ కార్తీక్ కుమార్ తెలిపారు

# పొగ త్రాగడం మానేయాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

హనుమకొండ, మే 31(వుదయం జిల్లా ప్రతినిధి) : "ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం" సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా పొగాకు నిరోధక అవగాహన కార్యక్రమాన్ని న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిబ్యునల్ కోర్ట్ న్యాయమూర్తి నారాయణ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.శ్రీధర్, హనుమకొండ జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా.ఏ.అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ డా.మోహన్ సింగ్, డా. శ్రీనివాస్,




పల్మనాలజిస్ట్ డా.పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా అనేక విధాలుగా చెడుగా ప్రభావితం చేస్తుంది అని తెలిపారు. పొగాకు వినియోగదారులలో అవగాహన కల్పించడం దానిని మానేయడానికి తగిన కారణాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. పొగాకు కోరికను అధిగమించడానికి తన దృష్టి మరల్చుకుని పొగ రహిత ప్రాంతానికి వెళ్లడం, వ్యాయామం ఒత్తిడిని తగ్గించడానికి యోగా మరియు సంగీతం వంటి ప్రత్యామ్నాయ సడలింపు పద్ధతులను ప్రయత్నించాలని సూచించారు. హనుమకొండ ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పొగాకు వినియోగం వలన కలిగే చెడు ప్రభావాలను వివరించారు. పొగాకు వాడకం గుండె మరియు ఊపిరితిత్తులను ప్రభావితం చేసే వ్యాధులకు దారితీస్తుంది, ధూమపానం గుండెపోటులకు ప్రధాన ప్రమాద కారకంగా ఉంటుంది కనుక పొగాకు కు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ముఖ్యంగా యువత పొగాకునకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరితో న్యాయమూర్తులు పొగాకు రహిత ప్రతిజ్ఞ ను చేపించారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.




కోదాడ సూర్యాపేట మే 31(వుదయం) జూన్ రెండున నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చెయ్యాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు.పోలీస్ గౌరవ వందనం తో పాటు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి ఇ ఓ అశోక్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు, డి ఆర్ డి ఓ వి అప్పారావు, ఎ ఆర్ డి ఎస్పీ నరసింహాచారి, ఎస్సీ కార్పొరేషన్ ఏ డి శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలు ప్రకృతి వ్యవసాయంలో రైతులముఖ్యపాత్ర అవసరం...

**–పెరుగుతున్న జనాభా వల్ల ఆహార ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది.**
**–ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి తో ప్రకృతి సిద్ధంగా దొరికే వాటితో చేయడం వల్ల ఖర్చు తగ్గి రైతుల నికర ఆదాయాన్ని పెంచవచ్చు.**
**–డాక్టర్. కన్నబాబు తృణ ధాన్యాల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త.**



పర్వతగిరి, మే 31 ( వుదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని గుగ్గిల్లోత్ తండాలో భారతీయ చిరుధాన్యాల పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హైదరాబాద్ పి వి నరసింహ రావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయ పరిధి లోని మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కన్నబాబు , తృణ ధాన్యాల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వల్ల ఆహార ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. మార్కెట్లో ఆహార కొరతను తీర్చేందుకు అధిక దిగుబడుల కోసం ఎరువులు, క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితం అవుతుంది. మితిమీరిన రసాయనిక ఎరువులు పురుగుల మందుల వినియోగం వల్ల భూసారం కోల్పోవడంతో పాటు పంటలకు మేలు చేసే క్రిమి కీటకాలు చనిపోతున్నాయి. తెగుళ్ల ఉధృతి కూడా పెరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి తో ప్రకృతి సిద్ధంగా దొరికే వాటితో చేయడం వల్ల ఖర్చు తగ్గి రైతుల నికర ఆదాయాన్ని పెంచవచ్చు. ఇందులో చిరుధాన్యాల ముఖ్య ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని వాటి పండించే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే వాటితో తయారు చేసే జీవామృతం, బీజామృతం మరియు ఇతర కషాయాలను వాడడం వల్ల మొక్కల పెరుగుదలకు ఎక్కువగా ఉపయోగపడే సేంద్రీయ కర్బనం పెంచడంతోపాటు ఎటువంటి కలుషితం లేకుండా వర్యావరణ పరిరక్షణ గా ఉంటుంది. ఈ కార్యక్రమంలో కేంద్రీయ మెట్ట పంటల శాస్త్రవేత్త నిర్మల, కేవికే శాస్త్రవేత్త సౌమ్య , హర్ష, స్థానిక మండల వ్యవసాయాధికారి ప్రశాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



పెద్దవంగర, మే 31 (వుదయం ప్రతినిధి): మండలంలోని పోచారం గ్రామ పరిధిలోని బత్తాయి తోట తండాకు చెందిన ధరవత్ దూల్యా నాయక్ మృతి చెందగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుకట్ల వీరన్న, మాజీ సర్పంచ్ సునవత్ లక్ష్మి బాలునాయక్, ఆర్ కె తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు అంగోతు సీతారాం నాయక్, బిఆర్ఎస్ నాయకులు అంగోతు శంకర్, కుకట్ల వెంకన్న, కుకట్ల బీమయ్య, కొంరయ్య, బానోతు జెత్రాం, కలేరు సోమయ్య, కుకట్ల లింగన్న, బాణోతు సజ్జన్, బానోతు రమేష్, భుక్యా మాన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగకూ నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

హనుమకొండ, మే 31(వుదయం జిల్లా ప్రతినిధి): ఆయుష్మాన్ ఆరోగ్య మందిర నర్సంపేట నగరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ కార్యక్రమం పై అవగాహన కల్పించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అరుణ్ వైద్యాధికారి మాట్లాడుతూ "పొగాకు వాడకాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన పెంచడం, అలాగే పిల్లలను పొగాకు పరిశ్రమల ప్రభావం నుండి రక్షించడం మన సమాజానికి అత్యంత అవసరం. పొగాకు వాడకం వల్ల ప్రతి ఏడాదీ కోట్లాది మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఇది పూర్తిగా నివారించి మరణాలు లేకుండా చేయాలని తెలియజేశారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ "పొగాకు వాడకాన్ని నియంత్రించడంలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్య



నిపుణులు, ఉపాధ్యాయులు మరియు ప్రతి పౌరుడు కలిసికట్టుగా పనిచేయాలి. ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదు, ఒక సామాజిక బాధ్యత కూడా. పొగాకు వాడకం వాడేవాళ్లకే కాకుండా వారి కుటుంబాలకు కూడా హానికరం," అని అన్నారు. దీనిని వాడడం వలన నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, హార్ట్ ఎటాక్, పక్షవాతము, జ్ఞాపకశక్తి లోపించడము, గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం జరగడం, కడుపులోని బిడ్డ ఎదుగుదల లేకుండా పుట్టడం ,అంగవైకల్యంతో పుట్టడము, వైవాహిక జీవితానికి ఆటంకం ఏర్పడడం మొదలగు అనార్థాలకు ప్రధాన కారణము ఈ పొగాకును వినియోగించడమే అని తేలినది. కాబట్టి దీనికి దూరంగా ఉండి ప్రజలంతా ఆరోగ్య సమాజానికి పునాదులు వేయాలని కోరినారు.పొగాకు లేని సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, పల్లెదవ ఖానా డాక్టర్ భావన, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు రాజి, సరోజన, పండరి భాయ్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీవాణి, అరుణ, వసుంధరా ,రాజమణి, అరుణ, రజిత, జామిన్ మల్లారెడ్డి, ఆశ కార్యకర్తలు సరోజన, కోమల, రమ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



లక్సెట్టిపేట, మే 31 (వుదయం ప్రతినిధి): మండలంలోని గ్రామ పంచాయతీలలో జూన్ మూడు నుంచి ఇరవై వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ దిలీప్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ ఆర్ చట్టం ఉద్దేశించి ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల రెవెన్యూ అధికారులు రెండు టీములుగా ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారన్నారు. మొదటి టీంకు తహసీల్దార్ దిలీప్ కుమార్, రెండవ టీంకు డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి టీం లీడర్లుగా వ్యవహరిస్తారని అన్నారు.రెవెన్యూ సదస్సుల్లో ఇది వరకు దరఖాస్తు చేసిన భూ భారతిలో, ఆన్లైన్లో పెండింగ్ ఉన్నవాళ్లు కాకుండా మిగితా వాళ్లు, కొత్త పట్టదారు పాసుబుక్ రానివాళ్లు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, రైతులు భూభారతి సమస్యలను రాతపూర్వకంగా కమిటీలకు తెలియజేయాలని సూచించారు.

# పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం



జయశంకర్ భూపాలపల్లి మే 31(వుదయం ప్రతినిధి)పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం కోర్టు ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వాడటం వలన క్యాన్సర్ బారిన పడుతారని, మెదడు, గుండె మరియు ఊపిరితిత్తులకు చాలా ప్రమాదం అన్నారు.కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు తెలిసిన వారితో పొగాకు వాడటం మాన్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్వతగిరి మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గం ఎన్నిక...

**–ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్...**

పర్వతగిరి, మే 31 ( వుదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు బీమల బిక్షపతి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంత గౌడ్ సమక్షంలో సమావేశమై భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ మండల కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ,వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్,కొండేటి శ్రీధర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు బీమల



బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో పూర్తి కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడు తెలిపారు.ప్రధాన కార్యదర్శులుగా బత్తిని దేవేందర్ ,జాటోత్ రవి నాయక్ , ఉపాధ్యక్షులుగా తొర్రి లక్ష్మణ్ యాదవ్ ,ఆరేపు ప్రభాకర్ ,పాయిలి యాకయ్య ,ఆకుతోట దివ్య , ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, సీనియర్ నాయకులు పిచ్చి రెడ్డి , గొల్లపల్లి సంతోష్, బొట్ల మధు, ఎనగంటి శ్రీనివాస్, చీమల చంద్రయ్య, గోనె సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ భవిష్యత్తు ఎంతో ఉపయోగపడతుంది



జయశంకర్ భూపాలపల్లి మే 31(వుదయం ప్రతినిధి) భవిష్యత్తు అభివృద్ధికి, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సింగరేణి జీవీటిసిలో లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న అభ్యర్థులకు ట్రైనింగ్ కిట్లను అందచేసి శిక్షణ కార్యక్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల భవిష్యత్తు అభివృద్ధికి, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో 87 మంది అభ్యర్థుల జాబితాను కమిషనర్ కార్యాలయం నుండి ఎంపిక చేశారని తెలిపారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజున అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. కమిషనర్ కార్యాలయం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం థియరీ తరగతులు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం నుండి క్షేత్ర స్థాయిలో సర్వే శిక్షణ ప్రారంభం కానుందని తెలిపారు. మొత్తం శిక్షణా కాలం 50 పని దినాలు ఉంటుందని స్పష్టం చేశారు. జులై 28, 29 తేదీలలో ఫీల్డ్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు రెండవ దశ శిక్షణ తరగతులు ఆగస్టు మాసం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి గ్రామ మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి–సోమేశ్వర రావు దంపతులకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన...




మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు,మండల మాజీ అధ్యక్షుడు రంగు కుమార్.

పర్వతగిరి, మే 31 ( వుదయం ప్రతినిధి) :పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి–సోమేశ్వర రావు దంపతుల 27 వివాహ వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల బొకే అందించి, ప్రజా జీవితంలో ప్రజలకు మరింత సేవలు అందించి,మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్ మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చీదురు తిరుపతి, రంగు కుమార్ (పర్తరైజర్) గ్రామ ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్ మండల్ యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**పర్వతగిరి తహశీల్దార్ టి. వెంకటస్వామి**




పర్వతగిరి, మే 32 (వుదయం పతినిధి) : భూ భారతి చట్టం ( 2 0 2 5 ) అవంలంలో భాగంగా, వచ్చే జూన్ నెల 3వ తేదీ నుంచి పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని, బుధవారం శనివారం తహశీల్దార్ టి. వెంకటస్వామి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా వచ్చే నెల 3వ తేదీ నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో జూన్ 03 న జమాల్ పురం, 04 న రావూరు, బురుగుమల్ల, 05 న రోళ్లకల్లు, గోపనపల్లి, 06 న అన్నారం షరీఫ్, 09 న వడ్లకొండ, 10 న చౌటపల్లి, 11 న కల్లెడ, 12 న ఏనుగల్లు, 13 న చింత నెక్కొండ, 16 న%&17 న పర్వతగిరి న తేదీలలో రైతుల సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ సదస్సు లలోభూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు అందించాలని సూచించారు. ప్రతి గ్రామ సదస్సుకు మండలంలోని న%శ్రీ% దరఖాస్తు ఫారంలు సంబంధిత అధికారులు నుండి అదే రోజు తీసుకొని మరల అదే రోజు సాయంత్రం 4.00 గంటలలోపు దరఖాస్తు చేసుకో గలరని, ఈ అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని పరిష్కరిస్తామని పర్వతగిరి తహశీల్దార్ టి. వెంకటస్వామి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తహశీల్దార్ టి. వెంకటస్వామి కోరారు.

## పర్వతగిరి మండల మాజీ కోప్షన్ షేక్ షబ్బీర్ సభ్యుని పరామర్శించిన.

**–పిఏసియస్ చైర్మన్ మనోజ్ గౌడ్ – మాజీ జెడ్ పి టి సి సింగులాల్.**



పర్వతగిరి, మే 31 ( వుదయం ప్రతినిధి): అన్నారం గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన మాజీ కోప్షన్ సభ్యుడు షేక్ నూరొద్దీన్( 70) మరణించగా వారి కుమారుడు షేక్ షబ్బీర్ పర్వతగిరి మాజీ కో ఆప్షన్ సభ్యుని, పర్వతగిరి పిఏసిఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, పర్వతగిరి మాజీ జెడ్ పి టి సి బానోత్ సింగ్ లాల్ పరామర్శించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మనోహర్, యాకయ్య, లక్ష్మణ్, సాబీర్, పాషా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



# గోల్డ్ లోన్స్‌పై కేంద్రం కీలక నిర్ణయం..

**- కొత్త మార్గదర్శకాలు ప్రతిపాదనలో ఆర్‌బీఐ!**




ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడాన్ని గోల్డ్ లోన్ అంటారు. దీనికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకరీతి నియమాలను రూపొందించాలని నిర్ణయించింది. భారతదేశంలో బంగారాన్ని పెట్టుబడిగా భావిస్తారు. ఇది కష్ట సమయాల్లో ఉత్తమ మూలధనంగా ఉపయోగపడుతుంది. బహుశా ఈ నమ్మకం వల్లనే, పురాతన కాలం నుండి దేశంలో 'గోల్డ్ లోన్' లాంటి సౌకర్యం ఉంది. 'మదర్ ఇండియా' సినిమాలోని 'బిర్జు' ని మీరు గుర్తుంచుకునే ఉంటారు. అతను తన తల్లి తనఖా పెట్టిన గాజులను సుఖి లాలా నుండి విడిపించుకుంటాడు. ఎందుకంటే అతని తల్లి ఆ గాజులకు బదులుగా లాలా నుండి అప్పు తీసుకుంది. గతంలో, గ్రామాలు, పొరుగు ప్రాంతాలలో, ధనవంతులు లేదా వడ్డీ వ్యాపారులు తమ బంగారాన్ని తాకట్టుగా ఉంచి అవసరమైన వారికి నగదు ఇచ్చేవారు. అప్పుడు ఈ బంగారం తరచుగా జప్తు చేయడం జరిగేది. తరువాత, దీని నుండి ప్రజలను రక్షించడానికి, బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు బంగారు రుణాల అందించడం ప్రారంభించాయి. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు, %చీదీఖీజ%ల ఈ బంగారు రుణ సౌకర్యాన్ని ఏకరీతి నిబంధనల పరిధిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. సామాన్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆర్‌బిఐకి అనేక సూచనలు చేసింది. భారత రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన బంగారు రుణాల కోసం ఏకరీతి నియమాల ముసాయిదాను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం సమీక్షించింది. దీని తరువాత, కొత్త నిబంధనలను అమలు చేసే ముందు అనేక విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని RBIని కోరింది. సామాన్యులకు బంగారు రుణం అవసరమని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలను అమలు చేస్తున్నప్పుడు, చిన్న మొత్తాలకు రుణాలు తీసుకునే వారిపై ప్రతికూల ప్రభావం చూపకూడదని ప్రభుత్వం పేర్కొంది. అంతేకాదు, వీలైతే, రూ. 2 లక్షల వరకు బంగారు రుణం తీసుకునే వ్యక్తులను ఆర్‌బిఐ ఈ కఠినమైన నిబంధనల పరిధికి దూరంగా ఉంచాలి. తద్వారా చిన్న రుణగ్రహీతలు త్వరగా, సకాలంలో బంగారు రుణాన్ని పొందవచ్చు. ఈ బంగారు రుణ నియమాలను సరిగ్గా అమలు చేయడానికి సమయం పడుతుంది. కాబట్టి, దాని సన్నాహాలు పూర్తి చేసిన తర్వాత, జనవరి 1, 2026 కి ముందు దీనిని అమలు చేయకూడదని కేంద్ర మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ సూచనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీక్షిస్తోంది. త్వరలో దానిపై నిర్ణయం తీసుకోవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం తన సూచనలపై, ఈ విషయానికి సంబంధించిన అన్ని వాటాదారులను ఆర్‌బిఐ సంప్రదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

ఇది సామాన్య ప్రజల నుండి సూచనలను కూడా పొందుతుంది. కొత్త నిబంధనల ప్రకారం, వెండి ఆభరణాలు, నాణేలను తాకట్టు పెట్టడం ద్వారా కూడా రుణాలు తీసుకోవచ్చు. దీనికి కూడా ఆర్‌బిఐ ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఇది 925 స్వచ్ఛత వెండికి చెల్లుబాటు కావచ్చు.ఇది కాకుండా, బంగారు రుణం కోసం కస్టమర్‌తో సంతకం చేసే ఒప్పందంలో ప్రతి నియమం గురించి పూర్తి సమాచారం ఉంటుంది.

# 2024-25 జీడీపీ వృద్ధి 6.5 శాతం




గత ఆర్థిక సంవత్సరం (2024-25) నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జీడీపీ వృద్ధి రేటు మార్కెట్ అంచనాలను మించి ఏడాది గరిష్ఠ స్థాయి 7.4 శాతానికి పెరిగింది. ప్రైవేట్ వినియోగం పుంజుకోవడంతో పాటు నిర్మాణం, తయారీ రంగాలు మంచి పనితీరును కనబర్చడం ఇందుకు దోహదపడింది. క్యూ4 వృద్ధి దన్నుతో 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదైంది. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి, 2023-24 వృద్ధి రేటు 9.2 శాతంతో పోలిస్తే బాగా తగ్గినప్పటికీ, ఈ ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసిన స్థాయిలోనే ఉంది. అంతేకాదు, చైనాతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉంది. ఈ జనవరి-మార్చిలో చైనా జీడీపీ వృద్ధి 5.4 శాతమే. వార్షిక, త్రైమాసిక వృద్ధిపరంగా ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న బడా ఆర్థిక వ్యవస్థగా భారత్ తన అగ్రస్థానాన్ని కొనసాగించింది. వరుసగా నాలుగేళ్లుగా భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లోకెల్లా అధిక వృద్ధిని నమోదు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం రూ.330.68 లక్షల కోట్లకు (3.9 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. తద్వారా ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో 6.3-6.8 శాతం వృద్ధి రేటుతో భారత్ జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే అవకాశాలున్నాయి. మరికొన్నేళ్లలో భారత ఎకానమీ సైజు 5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా.

# నాలుగేళ్లలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు




అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్.. వచ్చే మూడు నుంచి నాలుగేళ్ల కాలంలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో దేశవ్యాప్తంగా కొత్తగా 4,300 పడకలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. కొత్త హాస్పిటల్స్ ఏర్పాటు సహా ప్రస్తుత హాస్పిటల్స్ విస్తరణ ద్వారా ఈ అదనపు పడకలను చేర్చుకోనున్నట్లు అపోలో హాస్పిటల్స్ పేర్కొంది. ఇప్పటికే తొలి దశలో 2,000 పడకల ఏర్పాటుకు సంబంధించిన పనులు సాగుతున్నాయని పేర్కొంది. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ హాస్పిటల్స్ విస్తరణ ద్వారా 160 పడకలు చేర్చుకోవటంతో పాటు గచ్చిబౌలిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న హాస్పిటల్‌తో హైదరాబాద్‌లో మొత్తం పడకల సంఖ్య 1,400కు చేరుకోనుందని తెలిపింది. అలాగే బెంగళూరులో 200 పడకల సామర్థ్యం గల హాస్పిటల్ కొనుగోలుతో పాటు కొత్త హాస్పిటల్ ఏర్పాటుతో మొత్తం పడకల సంఖ్య 1,500కు చేరుకోనుందని పేర్కొంది. మరోవైపు పుణె, కోల్‌కతా, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో నెలకొల్పుతున్న హాస్పిటల్స్ కూడా ఈ ఏడాది అందుబాటులోకి రానున్నాయని తెలిపింది. క్యూ4 ఆదాయం రూ.5,592 కోట్లు: మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో అపోలో హాస్పిటల్స్ రూ.5,592 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.390 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.254 కోట్లు)తో పోల్చితే లాభం 54 శాతం వృద్ధి చెందగా ఆదాయం (రూ.4,944 కోట్లు) 13 శాతం పెరిగింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.21,794 కోట్ల ఆదాయంపై రూ.1,446 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.10 తుది డివిడెండ్‌ను డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

# ఉషా సరికొత్త ఉత్పత్తులు



భారత దేశంలో ఉన్న వినియోగదారుల మాన్నికైనా వస్తువులను అందించే బ్రాండ్ ఉషా. ఈ అంతర్జాతీయ బ్రాండ్ తాజాగా మూడు వంటగది పరికరాలైన 1200W MG మిక్సర్ గ్రైండర్, ఉషా కోల్ట్ ప్రైమ్ మిక్సర్ గ్రైండర్, ఉషా ఓ టి జి 20 L ఒవెన్ టోస్టర్ గ్రిల్లర్ తో విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. అధిక పనితీరు, ఆధునిక జీవనం కోసం తయారు చేయబడినది. "భారత గృహాలు మారుతున్న జీవ విధానాన్ని, విభిన్న అలవాట్లను ఆస్వాదిస్తున్నందున సామర్థ్యం, డిజైన్, వాడుక ని కాలగలిపు అందించే ఉత్పత్తులను అందించడం మనం ముఖ్యమైన లక్ష్యం. ప్రతి ఒక్క పరికరం సాటిలేని వంట అనుభవాన్ని అందించడానికి తగ్గట్టు ఎక్కడా చూడని ఫీచర్స్ ని, ఆలోచనాత్మకమైన డిజైన్ ని అందిస్తున్నాయి."లాంచ్ గురించి మాట్లాడుతూ ఉషా ఇంటర్నేషనల్ పరికరాల ప్రెసిడెంట్ మిస్టర్ రామ్ సుందర్శన్ అన్నారు. ఉషా 1200 W ఎం జి (టర్బో ఎక్స్) మిక్సర్ గ్రైండర్

ఎక్కువ నాణ్యత కలిగిన 1200 W, 100 కాపర్ మోటార్ తో పాటు రెండు బాల్ బేరింగ్ ల తో పాటు 24,000 RPMని అందిస్తుంది. అది గట్టి పదార్థాలైన పసుపు వంటి వాటిని కూడా చాలా సులభంగా గ్రైండ్ చేయగలదు. ముఖ్యమైన ఫీచర్స్ లో సులభమైన వాడుక కోసం క్లిప్ పెట్టి లాక్ చేసే జార్ లను, మూడు ఇంతల వేగం కలిగిన సెట్టింగ్ లను ఇంచ్ ల తో గ్రైండింగ్ ని మెత్తగా చేస్తాయి. 90 నిమిషాల నిరంతర పని సమయాన్ని అందించగలవు. అది నాలుగు గ్రేడ్ ల స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్ లతో వస్తుంది. పోలీ కార్బొనేట్ మూతలను, [illegible] పనితీరుని మెరుగుపరిచే బ్రాన్జ్ బుష్ లతో, స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్ లతో వస్తుంది. షాక్ నిరోధక ఏబిఎస్ శరీరంతో, యాంటీ స్కిడ్ పాదంతోపాటు వచ్చే పళ్ల జాలీతో టర్బో ఎక్స్ యొక్క ధర ?10,290 ఉంటుంది మరియు అది 2 సంవత్సరాల ఉత్పత్తి వారంటీ తోపాటు 5 ఏండ్ల మోటార్ వారెంటీతో వస్తుంది. చక్కని డిజైన్ తో పాటు మంచి పనితీరుతో రావడం వల్ల ఉషా కోల్ట్ ప్రైమ్ మిక్సర్ గ్రైండర్ మన రోజువారీ వాడుక కోసం డిజైన్ చేయబడినది. అది 500 W, 100% కాపర్ మోటార్ తో పాటు 20,000 RPM వేగం తో వస్తుంది మరియు దానిలో మూడు స్టెయిన్ లెస్ స్టీల్ జార్స్ ఉంటాయి దాని తోపాటు 4 ఫిన్ టెక్నో బ్లేడ్ లను, లీక్ లేని ఫ్లెక్సీ మూతలను మరియు ఎర్గనమిక్ హ్యాండిల్ లను కలిగి ఉంటుంది.

అవి తడి మరియు పొడి గ్రైన్డింగ్ లకు మరియు చట్నీ లకు బాగా పనికొస్తాయి. ఈ పరికరం మూడు వేగాల కలిగిన సెట్టింగ్ లను, డ్యూయల్ వేగం కలిగిన ఇంచింగ్ తో పాటు మెరుగైన నియంత్రణ ని అందిస్తుంది. దాని డిజైన్ లో షాక్ ప్రూఫ్ ఏబిఎస్ శరీరం, క్రోమ్ డీటైలింగ్, జారిపోకుండా ఉండే విధంగా అదనపు భద్రత కోసం రక్షణ ప్లగ్ ని అందిస్తుంది. కోల్ట్ ప్రైమ్ ధర ?4,690. అది 2-సంవత్సరాల ఉత్పత్తి వారెంటీ తో పాటు, 5 సంవత్సరాల మోటార్ వారెంటీని, రెండు ఏండ్లు ఉచిత ఇంటి సవేలను కలిగి ఉంటుంది.

# చైనాను అధిగమించిన భారత్..



భారతదేశంలో తయారీ రంగంలో రోజురోజుకూ విస్తరిస్తుంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎల్ఐ స్కీమ్ నేపథ్యంలో టాప్ కంపెనీలు కూడా తమ ప్రొడెక్ట్స్ తయారీను భారత్‌లోనే ఉత్పత్తి చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ ఆపిల్ తన ఐఫోన్ తయారీను భారత్‌లో విస్తరించింది. ఈ నేపథ్యంలో ఐఫోన్ ఎగుమతుల్లో చైనాను భారత్ అధిగమించింది. ఐఫోన్ ఎగుమతుల్లో భారతదేశం చైనాను అధిగమించింది. ముఖ్యంగా అమెరికాలో భారతదేశంలో ఉత్పత్తి చేసిన ఐఫోన్ ప్రొడెక్ట్స్‌కు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని నివేదికల్లో ఈ విషయం వెల్లడైంది. భారతదేశంలో ఐఫోన్ ప్రొడెక్ట్స్ ఎగుమతులు సంవత్సరానికి 76 శాతం వృద్ధిని సాధించాయి. ఈ అభివృద్ధికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా ఉత్పత్తులపై విధించిన 30 శాతం పరస్పర సుంకం కారణమని నిపుణులు స్పష్టం చేస్తుంది. ట్రంప్ నిర్ణయంతో భారతదేశం నుంచి అమెరికన్ మార్కెట్‌కు ఐఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. భారతదేశం ఏప్రిల్‌లో దాదాపు 3 మిలియన్ ఐఫోన్‌లను (లేదా 30 లక్షల యూనిట్లు) అమెరికాకు ఎగుమతి చేసింది అయితే చైనా నుంచి ఈ షిప్‌మెంట్‌లు కేవలం 9,00,000 యూనిట్లు మాత్రమే ఉన్నాయి. 2020లో కోవిడ్ మహమ్మారి కారణంగా ఎక్స్‌పోర్ట్ చెయిన్‌లో ఏర్పడిన అంతరాయాల దృష్ట్యా ఆపిల్ చైనా బయటి దేశాల్లో తయారీ కార్యకలాపాలను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న భారత్ దేశంలో ఐఫోన్ ఉత్పత్తుల తయారీకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేసింది. దీంతో చైనా తర్వాత ఐఫోన్ ఉత్పత్తికి దేశాన్ని రెండవ అతిపెద్ద కేంద్రంగా నిలిపింది. అలాగే ఏప్రిల్ 2 నుంచి అమెరికాలో చైనా నుంచి ఐఫోన్‌లపై అమలు చేసిన 30 శాతం సుంకం భారతదేశంతో పాటు ఇతర దేశాల నుండి దిగుమతులపై మరింత అనుకూలమైన 10 శాతం సుంకానికి భిన్నంగా ఉంటుందని నిపునులు చెబుతున్నారు. జూన్ త్రైమాసికం నుంచి భారతదేశంలో తయారైన ఐఫోన్‌లు యూఎస్ మార్కెట్లో అందుబాటులో ఉంటాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇటీవల ధ్రువీకరించారు. అయితే ఆశాజనకమైన వృద్ధి ఉన్నప్పటికీ ప్రస్తుత పెరుగుదల స్వల్పకాలికం కావచ్చని పరిశోధన సంస్థలు హెచ్చరిస్తున్నాయి. యూఎస్ ఐఫోన్‌ల డిమాండ్ ప్రతి త్రైమాసికంలో 20 మిలియన్ యూనిట్ల వరకు ఉంది. కానీ భారతదేశం 2026 వరకు ఈ లక్ష్యాన్ని చేరుకోకపోవచ్చని చెబుతున్నారు. ఆపిల్ భారతదేశంలో దాని తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి కృషి చేస్తుండగా ఉత్పత్తి ఎంత పెరగవచ్చనే దానిపై పలు పరిమితులు ఉండడం గమనార్హం.

# జాతీయం – అంతర్జాతీయం



## కేరళలో కొనసాగుతున్న భారీ వర్షాలు

తిరువనంతపురం : కేరళలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. దీంతో రాష్ట్రంలో అన్ని నదులు ఉధృత స్థాయిలో ప్రహిస్తున్నాయి. ప్రజల్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలిస్తున్నారు. కాగా, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం రెడ్ అలర్ట్ జారీ చేసింది. అతి భారీ వర్షాలు (24 గంటల్లో 20 సెం.మీ కంటే ఎక్కువ) కురిసే అవకాశం ఉంటే రెడ్ అలర్ట్ జారీ చేస్తారు. పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఎర్నాకుళం, ఇడుక్కి, త్రిస్సూర్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మిగిలిన ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ (భారీ నుంచి అతి భారీ వర్షాలు) జారీ చేసింది. మొత్తంగా 14 జిల్లాల్లోనూ శనివారం వరకూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కనీసం జూన్ 3 వరకూ కేరళలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, గత వారం రోజుల్లో కేరళలో 'అధిక వర్షపాతం' నమోదయిందని ఐఎండీ తెలిపింది. సాధారణంగా ప్రతీఏటా కేరళకు జూన్ 1వ వచ్చే నైరుతి రుతుపవనాలు ఈ సారి మే 24నే కేరళలో ప్రవేశించాయి. ఇదిలా ఉండగా, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రాబోయే 12 గంటల్లో క్రమంగా బలహీనపడి, తదుపరి 24 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు ఐఎండీ తెలిపింది.

## ఇప్పట్లో పాక్ కోలుకోవడం కష్టమే



ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ లోని 118 పోస్టులను, వారి సమాచార నిఘా నెట్‌వర్క్‌ను భారత సరిహద్దు భద్రతా దళాలు పూర్తిగా ధ్వంసం చేశాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ప్రశంసలు కురిపించారు. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. " ఉగ్రవాద స్థావరాలే లక్షంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్‌పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చి వేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుంది " అని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం%ా% పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బిఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్ముకశ్మీర్‌లో అమిత్ షా పర్యటించారు. జమ్ముకశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజిని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. జమ్ము రీజియన్‌లో శాంతిభద్రతల పరిస్థితిని , అమర్‌నాథ్ యాత్ర సన్నాహాలను సమీక్షించారు.

## హిందూకుష్‌లో కరిగిపోతున్న హిమానీనదాలు

భూతాపం మరో 2 డిగ్రీలు పెరిగితే ఈ శతాబ్దం అంతానికి హిందూకుష్ హిమాలయ పర్వత శ్రేణిలో హిమానీ నదాల మంచు 75 శాతం వరకు కోల్పోవచ్చని నూతన అధ్యయనం వెల్లడించింది. హిమానీ నదాలు కరిగిపోవడంపై ఏర్పడే ప్రభావాలపై తజికిస్థాన్ లోని దుషాంబేలో శుక్రవారం అంతర్జాతీయ సమావేశం ప్రారంభమైంది. ఐక్యరాజ్యసమితి విద్య,శాస్త్రీయ, సాంస్కృతిక, సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ, ఆసియా అభివృద్ధి బ్యాంకు సమన్వయంతో ఈ సమావేశం ఏర్పాటైంది.

ఈ సందర్భంగా అధ్యయనంపై చర్చించారు. ప్రపంచ దేశాలు పారిశ్రామిక యుగం కన్నా పూర్వపు స్థితికి 1.5 డిగ్రీల వరకు భూతాపాన్ని అదుపు చేయగలిగితే హిమాలయాల్లోను, కాకసస్ లోను 40 నుంచి 45 శాతం వరకు హిమానీనదాల మంచును కాపాడుకోవచ్చని అధ్యయనం సూచించింది. ఈ శతాబ్దం అంతానికి భూతాపం 2.7డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగితే నాలుగోవంతు హిమానీ నదాల మంచు కోల్పోవనడమౌతుందని పేర్కొంది. 2015 పారిస్ ఒప్పందం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్‌కు అదుపు చేయగలిగితే అన్ని రీజియన్లలో కొంతవరకు హిమానీ నదాల మంచు నిలిచి ఉంటుందని ఈ అధ్యయనం ప్రధానంగా సూచించింది. ఈమేరకు అనుకున్న లక్షం సాధిస్తే ప్రస్తుత హిమానీనదాల మంచులో 50 శాతం మిగిలి ఉంటుందని, అలాగే నాలుగు సున్నిత ప్రాంతాల్లో 20 నుంచి 30 శాతం వరకు మంచు స్థిరంగా ఉంటుందని అంచనా వేసింది. ఈ సదస్సులో ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ యింగ్‌మింగ్ మాట్లాడుతూ హిమానీనదాల మంచు కరిగిపోవడం జీవితాలకు ప్రమాద సూచిక అని, ఆసియా లోని 2 బిలియన్ కన్నా ఎక్కువ మంది ఈ హిమానీనదాల ఆధారంగా జీవిస్తున్నారని వెల్లడించారు. కర్బన ఉద్గారాలను నిరోధిస్తే హిమానీ నదాలు కరిగిపోవడం మందగిస్తుందన్నారు. ప్రపంచం మొత్తం మీద 2, 00,000హిమానీ నదాల మంచు కరిగిపోవడాన్ని గణించడానికి 10 దేశాలకు చెందిన 21 మంది శాస్త్రవేత్తలు ఎనిమిది హిమానీనదాల నమూనాలను ఉపయోగించారని చెప్పారు. ఈ దృశ్యాలన్నిటిలో హిమానీనదాలు కొన్ని దశాబ్దాలుగా మంచును విపరీతంగా వేగంగా కోల్పోయినట్టు బయటపడిందని , ఇది కొన్ని శతాబ్దాలపాటు కొనసాగుతుందని తెలిపారు.

## బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు



చండీగఢ్: పంజాబ్‌లోని ఓ బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు కార్మికులు మృతి చెందారు. 25 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన శ్రీ ముక్త్‌సర్ సాహిబ్ జిల్లాలోని లంబి నియోజకవర్గం పరిధిలోని సింఘే వాలా-ఫరీద్‌కోట్ కోట్లిలో శుక్రవారం జరిగింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, ఈ పేలుడు జరిగిన చోట అక్కడ రెండు క్రాకర్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఒక యూనిట్‌లో క్రాకర్లు తయారు చేసి, మరో యూనిట్‌లో క్రాకర్లు ప్యాక్ చేస్తారు. అయితే క్రాకర్లు తయారు చేసే చోట ఈ పేలుడు జరిగింది. పేలుడు కారణంగా భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు చనిపోగా, కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. అనంతరం వాపిని సివిల్ ఆస్పత్రికి, మరికొందరిని ఎయిమ్స్‌కి తరలించారు. ఎస్ఎస్‌పీ అఖిల్ చౌదరి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. 'బాణసంచా కర్మాగారంలో గురువారం అర్ధరాత్రి 1 గంటల సమయంలో పేలుడు జరిగింది. ఈ ఫ్యాక్టరీలో 45-50 మంది వరకు వలస కార్మికులు పనిచేస్తున్నారు. వారందరికీ ఆ ఫ్యాక్టరీ లోపల వసతి ఉంది.

## హార్వర్డ్‌లో చదివిన జిన్‌పింగ్ కుమార్తె.. అమెరికాలో రహస్య జీవనం ?



అమెరికాలోని చైనీయుల వీసాలను రద్దు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు ఆ దేశ విదేశాంగ మంత్రిమార్కో రూబియో ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా నిర్ణయంపై చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన రాజకీయ కార్యకర్త లారా లూమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి మసాచుసెట్స్‌లో నివసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మింగ్జిను కెమెరా ముందుకు తీసుకు వచ్చి ఆమె తండ్రి విధానాల గురించి ప్రశ్నిస్తానంటూ లూమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు తమ దేశానికి చెందిన వారు కాదని ఆమె వ్యాఖ్యానించారు. లూమర్ వ్యాఖ్యలతో జి మింగి అంశం తెరపైకి వచ్చింది. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి . ఆమె జీవితం అత్యంత రహస్యంగా కొనసాగుతోంది. చైనా లోని బెజియాంగ్ యూనివర్శిటీలో చదువుతున్నారు. ఆ తరువాత వేరే పేరుతో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్టు తెలుస్తోంది. ఆ తర్వాత ఆమె తిరిగి చైనాకు వెళ్లిపోయారు. అయితే తన చదువును కొనసాగించేందుకు ఆమె తిరిగి హార్వర్డ్‌కు వచ్చి ఉండవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మింగ్జి ఉంటున్న ప్రాంతం , ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్ని విషయాలను చైనా అధికారులు ఎప్పటికప్పుడు ఎవరికీ తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఆమె ఎక్కడ ఉంటుంది, ఏం చేస్తుంది అనే దానిపై కచ్చితమైన సమాచారం లేదు. కాగా ఆమె ప్రభుత్వ భద్రతలో మసాచుసెట్స్‌లో ఉంటున్నట్టు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. యూఎస్‌లో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలు రద్దు చేయనున్నట్టు రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్నవారు కూడా ఉంటారన్నారు.

అయితే దీన్ని బీజింగ్ తీవ్రంగా ఖండించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావోనింగ్ మాట్లాడుతూ యూఎస్ చర్య రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. జాతీయ భద్రత ముసుగులో అమెరికా భావజాలాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, యూఎస్ లోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ట్రంప్ సర్కారుకు మద్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమం లోనే జి మింగ్జి గురించి బయటకు రావడం గమనార్హం.

## దాడి చేద్దామని ప్లాన్ చేశాం..

### భారత్ ముందే బ్రహ్మోస్ మిసైళ్లను ప్రయోగించింది..




ఆపరేషన్ సింధూర్‌పై స్పందించాడు పాక్ ప్రధాని. భారత్ తమపై దాడి చేసింది నిజమేనని ఒప్పుకున్నారు. ముందు తామే దాడి చేయాలనుకున్నాం, కానీ ఆలోపే భారత్ బ్రహ్మోస్ మిసైళ్లను ప్రయోగించిందంటూ పేర్కొన్నారు.. రావల్పిండి సహా అనేక కీలక ప్రాంతాల్లో భారత్ చేసిన దాడుల్లో తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఊపర్ షేర్వాణీ..అందర్ పరేషానీ.. ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సత్తాను చవి చూసిన పాకిస్థాన్‌కు ఇంకా చెమటలు పడుతూనే ఉన్నాయి. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టుగా బారత్‌పై విషప్రచారానికి తెరలేపాడు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్.. తోకలాగా ఆర్మీ చీఫ్‌ను మునీర్ వెంటేసేకుని వెళ్లి అజార్ బైజాన్‌లో మొసలికన్నీరు కార్చారు. భారత్ దౌత్యవ్యూహంతో ఇప్పటికే పాక్ అంతర్జాతీయంగా ఏకాకిగా మారింది. టర్కీ, అజర్ బైజాన్, ఇరాన్ మాత్రమే పాక్‌కు మద్దతుగా నిలిచాయి. అజార్‌బైజాన్‌లో ఓ కార్యక్రమంలో మాట్లాడిన షాబాద్.. భారత్ పై తామే ముందు దాడి చేద్దామనుకున్నామని.. కానీ తమ కన్నా ముందే భారత్ బ్రహ్మోస్ మిస్సైల్స్‌తో తమపై దాడి చేసిందన్నారు. నమాజ్ తర్వాత దాడి చేద్దామనుకుంటే.. భారత్ ముందే దాడి చేసిందన్నారు. రావల్పిండి సహా అనేక కీలక ప్రాంతాల్లో భారత్ చేసిన దాడుల్లో తీవ్ర నష్టం జరిగిందన్నారు. కానీ భారత్ బాగా రాబడి పెరిగిందని, ఎన్నో ఆయుధాలను సమకూర్చుకుందన్నారు. భారత్ దాడుల గురించి తమ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ తనకు చెప్పారన్నారు షాబాజ్. భారత్ దాడుల వల్ల పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం జరగడమే కాకుండా ఇరుదేశాల మధ్య ఘర్షణను మరింత పెంచిందన్నారు. భారత్ దాడి చేసిన టైమ్‌లో తమ దేశాన్ని కాపాడుకోవడం మినహా మరే మార్గంలేదన్నాడు. పోరు నష్టమన్న మునీర్ సలహా మేరకు తాను కాల్పుల విరమణకు అంగీకరించారని కలరింగ్ ఇచ్చాడాయన . అంతేకాదు చేతులు కాలక ఆకులు పట్టుకున్నట్టు.. పహల్గామ్ ఉగ్రదాడిపై ఇన్ని రోజుల తరువాత స్పందించాడు పాక్ ప్రధాని. అలా జరిగి ఉండాల్సింది కాదంటూ పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో

### మేక్ ఇన్ ఇండియా కీలక పాత్ర పోషించింది




కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆపరేషన్ సిందూర్ లో మేక్ ఇన్ ఇండియా పాత్రను ప్రశంసించారు. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రోగ్రామ్ ద్వారా, ప్రైవేట్ రంగం మొదటిసారిగా రక్షణ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం పొందుతుందని తెలిపారు. స్వదేశీ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఆపరేషన్ సిందూర్ సమయంలో మేక్ ఇన్ ఇండియా కీలక పాత్ర పోషించిందని కేంద్ర రక్షణా శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూషన్ మోడల్ ద్వారా, ప్రైవేట్ రంగానికి మొదటిసారిగా ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు మెగా డిఫెన్స్ ప్రాజెక్ట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని, ఇది స్వదేశీ రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. గురువారం(మే 29) న్యూఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ వార్షిక వ్యాపార సదస్సు ప్రారంభ ప్లీనరీలో రాజ్‌నాథ్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో 5వ తరం యుద్ధ విమానాలను నిర్మించడానికి ఉద్దేశించిన ఎఎంసిఎ కార్యక్రమానికి అమలు నమూనాను ఒక సాహసోపేతమైన, నిర్ణయాత్మక అడుగుగా మంత్రి అభివర్ణించారు. ఎఎంసిఎ ప్రాజెక్ట్ కింద ఐదు నమూనాలను అభివృద్ధి చేయాలనేది ప్రణాళిక, దీని తరువాత సిరీస్ ఉత్పత్తి జరుగుతుంది. ఇది మేక్-ఇన్-ఇండియా కార్యక్రమం చరిత్రలో కీలకమైన మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మేక్-ఇన్-ఇండియా విజయాన్ని ప్రస్తావిస్తూ.. దేశం తన స్వదేశీ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోకపోతే పాకిస్తాన్, పీఓకేలలో ఉగ్రవాదంపై భారత సాయుధ దళాలు సమర్థవంతమైన చర్య తీసుకోలేకపోయేవని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పీఓకే భారతదేశంలో భాగమని, భౌగోళికంగా, రాజకీయంగా విడిపోయిన ప్రజలు ముందుగానే లేదా తరువాత స్వచ్ఛందంగా భారతదేశానికి తిరిగి వస్తారని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

## పాక్ కి షాకిచ్చిన బలూచ్.. మరో నగరం స్వాధీనం

పాకిస్థాన్‌కి బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) చుక్కలు చూపిస్తోంది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని కీలకమైన సురబ్ నగరాన్ని తమ సాయుధ యోధులు పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్లు బీఎల్‌ఏ ప్రకటించింది. బీఎల్‌ఏ ప్రతినిధి జియాంద్ బలోచ్ విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, సురబ్ నగరంలోని స్థానిక లెవీస్ స్టేషన్, పోలీస్ స్టేషన్, ఒక బ్యాంకు ఇప్పుడు తమ ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. పెద్ద సంఖ్యలో బీఎల్‌ఏ యోధులు సురబ్ నగరంలోని కీలక ప్రాంతాలను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. అంతేకాకుండా, క్వెట్టా-కరాచీ, సురబ్-ఖిదర్ ప్రధాన రహదారులపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, అదనపు డిప్యూటీ కమిషనర్ (ఏడీసీ) హిదాయత్ ఉల్లా ఊపిరాడక మరణించినట్లు తెలిసింది. సాయుధ దుండగులు ఆయన్ను ఒక గదిలో బంధించడం వల్లే ఈ ఘటన జరిగిందని చెబుతున్నారు. సురబ్ ప్రాంతంలో ప్రస్తుతం భయానక వాతావరణం నెలకొందని, బయటి ప్రపంచంతో సంబంధాలు దాదాపుగా తెగిపోయాయని స్థానిక వర్గాలు అంటున్నాయి. అయితే, ఈ ఘటనపై పాకిస్థాన్ ప్రభుత్వం లేదా భద్రతా సంస్థల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# చక్కని ఆరోగ్యం

## ఫిష్ ఆయిల్ తీసుకుంటే ఇన్ని లాభాలా..?



మంచి ఆరోగ్యం కోసం మంచి పోషకాహారం చాలా ముఖ్యం. ఆహారంతో పాటుగా శరీరానికి కొన్ని రకాల నూనెలు, కొవ్వులు కూడా తప్పనిసరిగా అవసరం. మంచి కొవ్వులు అనేవి శరీర కండరాలకి అవసరం. వాటిలో ఒకటే చేప నూనె. ఆహారంలో చేపల్ని తరచూ తినడం వల్ల మన శరీరానికి కావాల్సిన చేప నూనె సమృద్ధిగా అందుతుంది. లేదంటే.. చేప నూనె సప్లిమెంట్స్‌ని తీసుకోవడం వల్ల కూడా అందుతుంది. ఫిష్ ఆయిల్ అనేది చేపల నుంచి తీసిన ఒక రకమైన నూనె. ఫిష్ ఆయిల్‌లోని గుణాలు హార్ట్ హెల్త్, బ్రెయిన్ హెల్త్, ఇతర హెల్త్ బెనిఫిట్స్ అనేకం ఉన్నాయి. ఫిష్ ఆయిల్ బెస్ట్ యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది అనేక చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ నుండి రక్షించడంలో సాయపడుతుంది. ఒక గ్రాము ఫిష్ ఆయిల్‌లో సుమారు 300 నుంచి 500 మిల్లీగ్రాముల ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తాయి. ఇవి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. చేపనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చు. ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. పలు అధ్యయనాల ప్రకారం.. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే మీ గుండె ఆరోగ్యం, బ్రెయిన్ హెల్త్‌తో పాటు చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ఫిష్ ఆయిల్‌తో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చేపనూనెలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ఐకోసాపెంటోనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సేనోయిక్ ఆమ్లం. ఇది ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని తగ్గించడంలో మెడిసిన్‌లా పనిచేస్తుంది. ఇది గుండె జబ్బులా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఫిష్ ఆయిల్‌తో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఫిష్ ఆయిల్ క్యాప్సుల్‌లో 400 నుంచి1000 ఐయూ పరిమాణంలో విటమిన్ డి లభిస్తుంది. ఎముకలను బలంగా మార్చడంలో ఇది సహాయపడుతుంది. విటమిన్ డి కాల్షియం శోషణను కూడా మెరుగుపరుస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఐకోసపెంటెనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సేనోయిక్ ఆమ్లం చాలా లాభాలున్నాయి. ఫిష్ ఆయిల్‌లో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటిని ఆరోగ్యంగా మార్చుతుంది.

## ఉదయాన్నే ఒకే ఒక్క గ్లాస్ తాగితే చాలు..

### - దెబ్బకు శరీరం మొత్తం క్లీన్..



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించడం.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా మంచిది. అలాంటి మంచి ఆహారాలలో బార్లీ ఒకటి.. పోషకమైన తృణధాన్యమైన బార్లీ గింజలను పురాతన కాలం నుంచి ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. బార్లీ నీరు శరీరాన్ని డీటాక్సిఫై చేయడమే కాకుండా అనేక వ్యాధులను నివారిస్తుంది. ఎన్నో పోషకాలు దాగున్న బార్లీని చాలా మంది నిపుణులు గరిబోళ్ల సంజీవని అంటారు.. ఆయుర్వేదంలో దీనిని అద్భుతమైన ఔషధంగా పేర్కొంటారు.. బార్లీ నీటిని ఉదయాన్నే రెగ్యులర్‌గా తాగడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. ఇది హైడ్రేషన్, జీర్ణక్రియకు సహాయపడుతుంది.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని నిర్విషీకరణ (డిటాక్సిఫై) చేయడానికి సహాయపడుతుంది. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఫైబర్ %-% యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలతో నిండి ఉన్న బార్లీ నీరు.. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యలు, గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం లాంటి పొట్ట సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. మూత్రపిండాలు క్లీన్ అవుతాయి: బార్లీ నీటిని తాగడం వల్ల శరీరం నుండి అన్ని హానికరమైన పదార్థాలు తొలగిపోతాయి.. దీంతో శరీరం డిటాక్సిఫై అవుతుంది. అంతేకాకుండా బార్లీ మూత్రపిండాలలో హానికరమైన పదార్థాలు పేరుకుపోకుండా నిరోధించడంతోపాటు.. రాళ్లు, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గుతుంది: బరువు తగ్గడానికి బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. బార్లీ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా బార్లీనీరు డీహైడ్రేషన్ ప్రమాదం నుంచి కాపాడుతుంది. శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. రక్తపోటును అదుపులో ఉంచి.. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అధిక రక్తపోటుతో బాధపడే వారు బార్లీ నీటిని తాగవచ్చు. బార్లీ నీరు అధిక రక్తపోటును అదుపులో ఉంచి.. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

## ఈ అరుదైన పండు పవర్ తెలిస్తే..



సీమ చింతకాయ.. గ్రామీణ నేపథ్యం కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ పండు గురించి తెలిసే ఉంటుంది. గతంలో గ్రామాల్లు, పల్లెల్లో ఈ సీమ చింతచెట్లు ఎక్కువగా కనిపించేవి.. కానీ, ప్రస్తుతం పట్టణీకరణ కారణంగా పల్లెలు కూడా కాంక్రీట్ జంగిల్‌లుగా మారిపోతున్నాయి. దీంతో ఇలాంటి చెట్లు నేటి తరానికి పరిచయం కూడా లేకుండా పోతున్నాయి. అయితే, సాధారణ చింతకాయతో పోలిస్తే.. సీమ చింతకాయ రుచిలో కాస్త వగరు, తీపి కలగలిసిన విలక్షణమైన రుచిని కలిగి ఉంటాయి. కానీ ఈ అరుదైన పండు కేవలం రుచిలోనే కాదు, ఆరోగ్య ప్రయోజనాల విషయంలోనూ అద్భుతమైన నిధి లాంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ఈ చిన్నసైజు సీమ చింతకాయతో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. సీమ చింతకాయలలో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. గులాబీ, ఎరుపు, తెలుపు రంగుల్లో ఉండే సీమ చింతకాయలు కాస్త తీయ్యగా, వగరుగా ఉంటాయి. కానీ, ఇందులోని పోషకాల విషయానికి వస్తే.. విటమిన్ ఎ, బి, సి, మెగ్నీషియం, ఐరన్, కాపర్, పాస్పరస్, ప్రోటీన్స్, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా నిండివున్నాయి. సీమ చింతకాయలు రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని తినడం వల్ల ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు దూరం అవుతాయి. జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, ఏకాగ్రతను పెంచుతాయి. సీమ చింతకాయలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచి కఫాన్ని తగ్గిస్తుంది. గొంతు, చిగుళ్లు, నోటిపూత నివారణకు ఉపయోగపడుతుంది. సీమ చింతకాయలు తరచూ తినడం వల్ల మధుమేహం వ్యాధిగ్రస్తులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. సీమ చింతకాయలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. అకలి తగ్గుముఖం పడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని నియంత్రిస్తుంది. తద్వారా ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. పీచు పదార్థాలు అధికంగా ఉండి, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉంటాయి. సీమ చింతకాయలోని గుణాలు గుండె ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉండే పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తపోటును సమతుల్యంగా ఉంచడంలో సీమ చింతకాయ మరింత మేలు చేస్తుంది. క్షయవ్యాధి నివారణకు ఈ చెట్టు వేర్లు బాగా పనిచేస్తాయి.

## ఉదయాన్నే ఈ లక్షణాలు ఉన్నాయా..

### - రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగినట్లే!



మధుమేహం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న ఒక సాధారణ ఆరోగ్య సమస్య. దీనిని సకాలంలో గుర్తించి, నియంత్రించకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు శరీరం కొన్ని సంకేతాలను చూపుతుంది. ముఖ్యంగా ఉదయం పూట ఈ లక్షణాలు స్పష్టంగా కనిపించవచ్చు. వీటిని ముందుగానే గుర్తించడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు. మధుమేహం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న సాధారణ ఆరోగ్య సమస్య. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు శరీరం కొన్ని సంకేతాలను చూపుతుంది, ముఖ్యంగా ఉదయం పూట. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు. అధిక దాహం, అలసట, మసక దృష్టి వంటివి ప్రధాన లక్షణాలు. మీరు రాత్రిపూట చాలా నీరు తాగనప్పటికీ, ఉదయం లేవగానే విపరీతమైన దాహం వేయడం, లేదా రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్లాల్సి రావడం అధిక రక్త చక్కెర స్థాయిలకు సంకేతం కావచ్చు. రాత్రి బాగా నిద్రపోయినప్పటికీ, ఉదయం నిద్రలేవగానే తీవ్రమైన అలసట, శక్తి లేనట్లు అనిపించడం కూడా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినట్లు సూచిస్తుంది. శరీర కణాలు గ్లూకోజ్‌ను సరిగా గ్రహించలేకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఉదయం లేచినప్పుడు దృష్టి మసకబారినట్లు అనిపించడం, లేదా వస్తువులు స్పష్టంగా కనిపించకపోవడం అధిక రక్త చక్కెర స్థాయిలకు మరో సూచన. ఇది కంటి లెన్స్‌లోని ద్రవ స్థాయిలలో మార్పుల వల్ల సంభవిస్తుంది. చిన్నపాటి గాయాలు లేదా కోతలు సాధారణం కంటే ఎక్కువ సమయం తీసుకోవడం కూడా అధిక రక్త చక్కెర స్థాయిలను సూచిస్తుంది. అధిక చక్కెర స్థాయిలు రక్త ప్రసరణను ప్రభావితం చేస్తాయి, దీనివల్ల గాయాలు నెమ్మదిగా నయమవుతాయి. పునరావృతమయ్యే ఫంగల్ ఇన్ఫెక్షన్లు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు లేదా చర్మ ఇన్ఫెక్షన్లు వంటివి రోగనిరోధక శక్తి బలహీనపడటం వల్ల సంభవిస్తాయి, ఇది తరచుగా అధిక రక్త చక్కెర స్థాయిల కారణంగా ఉంటుంది.

ప్రయత్నించకుండానే బరువు తగ్గడం కూడా మధుమేహం యొక్క లక్షణం కావచ్చు. శరీరం శక్తి కోసం కొవ్వును, కండరాలను ఉపయోగించుకోవడం వల్ల ఇది జరుగుతుంది. ఈ లక్షణాలు మీకు ఉదయం పూట తరచుగా కనిపిస్తే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. ముందస్తు నిర్ధారణ మరియు చికిత్స మధుమేహాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది.

## మొలకలతో ఎన్నో లాభాలు..!




మొలకలలో ఉండే పోషకాలు మన శరీరాన్ని ముఖ్యంగా గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మొలకల్లో పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే వీటిలో కొలెస్ట్రాల్ చాలా తక్కువగా ఉండటం వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. కాబట్టి మొలకలు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. మొలకలు కేవలం గుండెకు మాత్రమే కాదు.. శరీరంలోని ఇతర భాగాలకు కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిలో విటమిన్ C, విటమిన్ K, ఫోలేట్, ఫైబర్, ఖనిజాలు, అనేక ఎంజైమ్ లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిపి మొలకలను సూపర్ ఫుడ్ జాబితాలో చేర్చాయి. వీటిలోని ఫైబర్ శరీరంలో జీర్ణక్రియను మెరుగుపరుస్తూ ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా సహాయపడుతుంది. దీని వల్ల కడుపులో ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు సులభంగా తగ్గిపోతాయి. మొలకల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్ ను తొలగించడానికి సహాయపడతాయి. ఇవి శరీరం లోపల ఉన్న కణాలను ఆరోగ్యంగా కాపాడుతూ కొత్త కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. కొల్లాజెన్ వల్ల చర్మం నిబ్బరంగా మెరుగైన రీతిలో ఉంటుంది. అందుకే మొలకలు చర్మ యవ్వనాన్ని కాపాడటానికి చాలా అవసరమైనవి. మొలకల్లో అధికంగా ఉండే విటమిన్ C మన రోగనిరోధక శక్తిని బాగా పెంచుతుంది. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు నిరోధకంగా మారుతుంది. సీజనల్ ఫ్లూ, కఫం, జలుబు వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఒక విధంగా విటమిన్ C శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. మొలకల్లో ఉండే ఫోలేట్, విటమిన్ K మెదడు పని తీరును మెరుగుపరుస్తాయి. ఫోలేట్ మానసిక శక్తిని పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అలాగే విటమిన్ K రక్త కణాల ద్వారా రక్త ప్రసరణకు సహాయపడటం వల్ల మెదడులో ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది.

వీటి కారణంగా మన మెదడు చురుకుగా, జాగ్రత్తగా పని చేస్తుంది. మొలకల్లోని పోషకాల వల్ల శరీరం ఆరోగ్యవంతంగా ఉండటమే కాక మానసిక శాంతి, శక్తి, ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడటానికి కూడా సహకరిస్తుంది. మీ రోజువారీ ఆహారంలో మొలకలను చేర్చుకోవడం వల్ల మీరు శరీరానికి కావాల్సిన పలు ముఖ్యమైన పోషకాలను సులభంగా అందించుకోవచ్చు.

## ఈ సీడ్‌ని తక్కువ అంచనా వేయకండి..!

మామిడి కాయను తిన్న తర్వాత చాలా మంది దాని టెంకను పారేస్తుంటారు. కానీ వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..? ఈ చిన్న టెంకలో ఎన్నో విలువైన పోషకాలు, ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇది మన ఆరోగ్యాన్ని చాలా బలపరుస్తుంది. ముఖ్యంగా డయాబెటిస్, జీర్ణక్రియ, ఎముకల బలానికి ఇది సహాయపడుతుంది. మామిడి టెంక పొడిని తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచవచ్చు. ఇది ముఖ్యంగా షుగర్ వ్యాధితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది. శరీరం ఇన్సులిన్ కు బాగా స్పందించేలా చేసి గ్లూకోజ్‌ను సరిగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా పెరగకుండా ఉంటాయి. మామిడి టెంకలో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇవి వైరస్ లు, బాక్టీరియాల వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తాయి. ఈ పోషకాల వల్ల శరీరం త్వరగా రోగాలను ఎదుర్కొనే శక్తిని పొందుతుంది. ఈ టెంకలో ఉండే సహజ పదార్థాలు కాలేయానికి సహాయపడతాయి. మామిడి టెంకలోని యాక్టివ్ కాంపౌండ్లు కాలేయాన్ని శుభ్రం చేసి దాని పని తీరును మెరుగుపరుస్తాయి. దీని వల్ల కాలేయం బలంగా పని చేసి మలినాలను సులభంగా బయటకు పంపగలుగుతుంది. మామిడి టెంకలో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాల వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. పెద్దలకే కాకుండా పిల్లల ఎదుగుదలకు కూడా ఈ టెంక పొడి చాలా ఉపయోగపడుతుంది. ఈ టెంకలో శరీర మంటను తగ్గించే గుణాలు ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. శరీరంలో ఏర్పడే అంతర్గత మంటలు, కీళ్ల నొప్పులు వంటి సమస్యలకు ఇది ఉపశమనం ఇస్తుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఈ టెంక పొడి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మామిడి టెంకను పొడి చేసి తినడం ద్వారా జీర్ణక్రియ వ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. ఈ పొడిలోని ఫైబర్ పదార్థాలు అజీర్ణం, కడుపులో వాయువు, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ ఈ పొడిని కొద్దిగా తీసుకుంటే జీర్ణక్రియ బాగా జరుగుతుంది. మామిడి టెంక నుంచి తీసే నూనె చర్మానికి సహజమైన మాయిశ్చరైజర్ లా పని చేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. టెంక పొడిని తేనె లేదా పాలతో కలిపి ముఖానికి ఫేస్ ప్యాక్ లా వాడితే చర్మం మెరిసేలా తయారవుతుంది. మొదట మామిడి టెంకలను బాగా ఎండబెట్టాలి. ఆ తర్వాత మిక్సీలో వేసి సన్నని పొడి చేసుకోవాలి. ఈ పొడిని రోజూ టీలో కలిపి తాగవచ్చు.

# సినిమా





## జార్జియాలో 'అఖండ 2'

### షూటింగ్ వీడియో వైరల్

నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్ర బృందం జార్జియా చేరుకుంది. అక్కడ బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' (అఖండ 2 –తాండవం) పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇప్పుడు జార్జియాలోని సుందరమైన ప్రదేశాలను ఎంచుకుంది. బోయపాటి శ్రీను ఈ యాక్షన్ బ్లాక్‌లను అత్యంత భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఈ జార్జియా షెడ్యూల్‌లోనే బాలయ్య రెండో పాత్రకు సంబంధించిన ఒక భారీ ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. గతంలో 'గౌతమిపుత్ర శాతకర్ణి' షూటింగ్ కూడా జార్జియాలో జరిగింది. ఇప్పుడు 'అఖండ 2' వంటి భారీ పాన్ ఇండియా చిత్రానికి కూడా అదే లొకేషన్ ఎంచుకోవడంతో, విజువల్స్ అద్భుతంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## విజయ్ దేవరకొండకు కాంతారావు స్మారక పురస్కారం

### స్పందించిన నటుడు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నటుడు విజయ్ దేవరకొండకి 'కాంతారావు స్మారక పురస్కారం' ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తనకు ఈ అవార్డు ప్రకటించడంపై విజయ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేస్తూ విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నాకు కాంతారావు స్మారక పురస్కారం రావడం చాలా గౌరవంగా ఉంది. నట ప్రపూర్ణ కాంతారావు గారి పేరు మీద ఈ అవార్డు రావడం నా అదృష్టం. తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీకి, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను". అలాగే, 2016లో వచ్చిన పెళ్లిచూపులు సినిమాకి 2వ ఉత్తమ చిత్రంగా అవార్డు రావడం కూడా సంతోషంగా ఉంది. పెళ్లిచూపులు ఎప్పటికీ నా గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. నా అభిమానులందరికీ, ఇది మీకోసమే. మీ ప్రేమ నాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంది. నా కుటుంబ సభ్యులకి, డైరెక్టర్స్‌కి, నా టీమ్‌కి.. ఈ ప్రయాణంలో నాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఇట్లు మీ విజయ్ దేవరకొండ అంటూ విజయ్ రాసుకొచ్చాడు.



## వెరైటీ డ్రెస్సులో సమంత.. కళ్ళు చెదిరిపోయేలా అందాల జాతర



## ఆయన కొడుకొచ్చాడని చెప్పు

### 'భైరవం' విడుదల రోజున మంచు మనోజ్ ఎమోషనల్ పోస్ట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం భైరవం. మంచు మనోజ్, నారా రోహిత్ కీలక పాత్రల్లో కనిపించారు. తమిళంలో సూపర్ హిట్టైన 'గరుడన్' చిత్రానికి ఇది రీమేక్‌గా వచ్చింది. 'నాంది', 'ఉగ్రం' వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన విజయ్ కనకమేడల ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధా మోహన్ ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా సమ్మర్ కానుకగా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా నేడు విడుదల కాగా.. ఈ సందర్భంగా మంచు మనోజ్ ఆసక్తికర పోస్ట్‌ను పెట్టాడు. ఈ సినిమాకు మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ రావడంతో ఆనందంలో ఉన్న మంచు మనోజ్ ఒక ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నాడు. తన తండ్రి మోహన్ బాబు పెద్ద రాయుడు ఫొటోను తీసుకుని పక్కన భైరవంలోని తన గజపతి పాత్ర ఫొటోను ఎడిట్ చేసి పెట్టాడు. దీనికి 'ఆయన కొడుకు వచ్చాడని చెప్పు' అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. మరోవైపు భైరవం సినిమా చూసిన ప్రేక్షకులు మంచు మనోజ్ కమ్ బ్యాక్ ఇచ్చాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. దాదాపు ఏడేళ్ల తర్వాత మనోజ్ మంచి హిట్టు కొట్టాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌లో పాల్గొన్న నటి



అర్చనా సింగ్... తెలుగు ప్రేక్షకులకు ఈ పేరు కొత్తగా అనిపించినా, కన్నడ, తమిళ, మలయాళ చిత్ర పరిశ్రమల్లో ఆమె ఓ సుపరిచిత నటి. కన్నడలో కాంతామణిగా పేరొందిన అర్చనా, ఇటీవల హిమాలయాల్లోని "ఎవరెస్ట్ బేస్ క్యాంప్" సాహస యాత్రలో పాల్గొని తన ధైర్యాన్ని చాటింది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనేదే తన లక్ష్యమని చెప్పకనే చెప్పింది. ఎం.బి.ఏ. పట్టభద్రురాలైన అర్చనా, సినిమా అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే, "విప్రో", "ఐ.టి.సి. గ్రూప్ ఆఫ్ హోటల్స్", "కింగ్ ఫిషర్", "జెట్ ఎయిర్‌లైన్స్" వంటి ప్రముఖ సంస్థల్లో ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసింది. కన్నడ, తమిళ చిత్రాల్లో నటించిన ఈ అందాల నటి, తెలుగులో "దమయంతి – కౌశిక్ వర్మ" చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం "మై ఫాదర్ – మై హీరో" అనే చిత్రంతో మలయాళంలో అరంగేట్రం చేస్తోంది, ఈ చిత్రం ఇంగ్లీష్‌లోనూ రూపొందుతోంది. శాస్త్రీయ నృత్యంలో నైపుణ్యం కలిగిన అర్చనా, సమయం దొరికినప్పుడల్లా నృత్య ప్రదర్శనలు కూడా ఇస్తుంది. కన్నడ, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్‌లలో స్వీయవంతంగా మాట్లాడే ఆమె, తెలుగు, తమిళ భాషల్లోనూ పట్టు సాధించింది. ◘

# మంత్రి ఉత్తమ్ కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

**సిద్దిపేట/హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాలేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.



### కేసీఆర్ బతుకుదెరువు చూపించారు..

'మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూరు?లు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీష్‌రావు ప్రశ్నించారు.

### మా పార్టీ నుంచి వెళ్లిన నేతలను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు

పీసీసీ అధ్యక్ష హోదాలో ఉంటూ మహేశ్‌కుమార్‌గౌడ్ చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌తో భారాస నేతలు రహస్యంగా సమావేశమయ్యారంటూ మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. "బట్ట కాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు నిజం కావు. మా పార్టీ నుంచి వెళ్లిన నేతలను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు. పెళ్లిలోనో, చావులోనో కలిసిన సందర్భాలే తప్ప వ్యక్తిగతంగా కలవలేదు. మీరు విలువలు విస్మరించి రేవంత్‌రెడ్డి బాటలోనే నడుస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీల అమలుపై దృష్టిపెట్టాలి" అని హరీశ్‌రావు తెలిపారు.

# గులాబీని దూరం పెట్టేసిన కవిత

**అదిలాబాద్ :** బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడినా, ప్రజల్లోకి వెళ్లి ఏదైనా కార్యక్రమాలు చేసినా, లేక పార్టీ కార్యక్రమాలు చేపట్టినా తప్పనిసరిగా ధరించేది బీఆర్ఎస్ కండువానే! ఈ విషయంలో సందేహం లేదు. ఏదైనా మర్చిపోతే తప్ప, లేకపోతే నాయకులు ఎంతటి వారైనా, ఎంత ఉన్నత పదవిలో ఉన్నా ఖచ్చితంగా కండువా వేసుకోవాలనీ గతంలో కేసీఆర్ కూడా ఆదేశించారు. అలా చేయకపోతే వారిని పార్టీ నాయకులుగా ఎలా గుర్తించాలని ఆయన కఠినంగానే హెచ్చరించారుదీనికి కారణం ఉంది. తొలి విడత ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత కొందరు ధిక్కార స్వరం వినిపించారు. అయినా పార్టీలోనే ఉన్నారు. కానీ వారు కండువాను విస్మరించారు. తద్వారా తమ నిరసనను పార్టీ నాయకుడికి చెప్పాలన్నదే వారి వ్యూహం అయి ఉండొచ్చు. కానీ కేసీఆర్ ఈ విషయంలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. "మీరు ఏం చేసినా కండువా వేసుకోండి. అదే మనకు గుర్తింపు. మీరు మర్చిపోయానని చెబితే కేసీఆర్ క్షమిస్తాడు, కానీ తెలంగాణ సమాజం క్షమించదు," అని అన్నారు.కట్ చేస్తే? తాజాగా కేసీఆర్ కుమార్తె కవిత కండువాను పక్కన పెట్టారు. గురువారం ఆమె మీడియాతో చిట్‌చాట్ చేసినప్పుడు కానీ, అదే సమయంలో కొందరు యువకులు తెలంగాణ జాగృతిలో చేరినప్పుడు కానీ, ఆమె వారికి జాగృతి జెండాలనే కప్పారు తప్ప, బీఆర్ఎస్ జెండాలను మెడలో వేయలేదు. తాను కూడా వేసుకోలేదు. వాస్తవానికి గులాబీ వర్ణంలో మెరిసిపోయే బీఆర్ఎస్ కండువాపై కేసీఆర్, కారు గుర్తులు ముద్రించి ఉంటాయి. వీటిని ధరించడం నాయకులు గౌరవంగా కూడా భావిస్తారు.ఇక తాజాగా మంచిర్యాలలో పర్యటిస్తున్న సమయంలో కూడా కవిత బీఆర్ఎస్ కండువాను పక్కన పెట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తాను జైల్లో ఉన్నప్పుడు బిజెపి లో కలుపుతామనీ పార్టీ నేతలు కొందరు చెప్పారు. అయితే బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి నేను అప్పుడే ఒప్పుకోలేదు. ఇప్పుడు ఎందుకు ఆ నిర్ణయాన్ని సమర్థిస్తాను.




పార్టీ అధినేత కేసీఆర్ కు తాను లెటర్ రాయడం లో నా తప్పేం లేదన్నారు. తన తండ్రి కేసీఆర్ ను కలిసే అవకాశం వచ్చింది , కానీ కలవలేకపోయాను. ఈ క్రమంలో ఆయనకు కొన్ని విషయాలు స్పష్టం చేసేందుకు లేఖ రాసినట్లు స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు అధినేత, గురువు అని.. పార్టీ అధినేతకు తాను గతంలో పలు లేఖలు రాసినట్లు తెలిపారు. కానీ వాటిని వదిలిపెట్టి, కేవలం ఈ లెటర్ బయటికి తెచ్చిన వారు ఎవరు, ఈ కుట్ర వెనుక ఉన్న వారిని పట్టుకోండి అని ఛాలెంజ్ విసిరారు.మంచిర్యాలలో జరుగుతున్న వివాహానికి వెళ్తున్న సందర్భంగా కవిత పెద్దపల్లి పట్టణంలో అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద ఆగారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవితకు పెద్దపల్లి నియోజకవర్గం ఃఖీూ నాయకురాలు దాసరి ఉష ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ లు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించినప్పుడు కానీ, యువకులతో ముచ్చటించేప్పుడు కానీ ఎక్కడా బీఆర్ఎస్ కండువా ఆమె మెడలో కనిపించలేదు. మరి ఆమె ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారా? లేక మరిచిపోయారా? అనేది చర్చగా మారింది. మరిచిపోయినా, ఉద్దేశపూర్వకంగా చేసినా? కేసీఆర్ గతంలో చెప్పినట్లు అది సీరియస్ మ్యాటరే. సో? ఏం జరుగుతుందో చూడాలి.

# ఎర్త్ ఎవరికి..బెర్త్ ఎవరికి... ఆ నలుగురకి చెక్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల భర్తీ డైలీ ఎపిసోడ్ అయిపోయింది. రోజుకో ట్విస్ట్..క్లైమాక్స్‌లో ఇంటర్వెల్ రేంజ్‌లో ఏదో ఒక అడ్డంకి వచ్చి పడుతూనే ఉంది. అయితే ఈసారి అన్నింటినీ క్లియర్ చేస్తూ పార్టీ అధిష్టానం ముందుకెళ్తోందట. జూన్ మొదటి వారంలో క్యాబినెట్ విస్తరణ చేయాలని ఫిక్స్ అయినట్లు పార్టీ వర్గాల టాక్. అందుకు అనుగుణంగా పార్టీ కమిటీలను కూడా ఒక్కొక్కటిగా భర్తీ చేస్తోంది. పార్టీ అతి కీలకమైన పీఏసీతో పాటు అడ్వైజరీ, క్రమశిక్షణ కమిటీ, డీలిమిటేషన్ కమిటీ, సంవిధాన కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో మిగతా వాటికి లైన్ క్లియర్ అయ్యిందనే చర్చ పార్టీలో జోరుగా నడుస్తోంది.కమిటీల నియామకంతో క్యాబినెట్ కూర్పుపై ఇన్ డైరెక్ట్‌గా ఇండికేషన్ ఇచ్చినట్లేననే చర్చ పార్టీలో జరుగుతోంది. పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక కమిటీ అయిన పీఏసీలోకి నలుగురు మంత్రులు మినహా అందరికి అవకాశం కల్పించారు. పీఏసీలో క్యాబినెట్ మంత్రులందరూ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారని మెన్షన్ చేసినా.. నేరుగా ఆ నలుగురు మంత్రుల పేర్లు లేకపోవడం చర్చకు దారితీస్తోంది.ప్రధానంగా పీఏసీలో కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఛాన్స్ దక్కలేదు. వీరిలో కొండా సురేఖకు క్యాబినెట్ నుంచి కచ్చితంగా ఉద్వాసన పలుకుతారనే చర్చ బలంగా నడుస్తోంది. అందుకే ఆమె ప్లేస్‌లో పీఏసీ కమిటీలోకి అదే సామాజికవర్గం మున్నూరు కాపుకు చెందిన ఆది శ్రీనివాస్‌కు కమిటీలో చోటు దక్కిందంటున్నారు. దీని ద్వారా మంత్రివర్గంలో కూడా ఆది శ్రీనివాస్‌కు పక్కా ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది.ఇక మిగతా మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి



వెంకట్‌రెడ్డిలకు ఎందుకు ఛాన్స్ రాలేదనే చర్చ జరుగుతోంది. పీఏసీ కమిటీలో ఛాన్స్ దక్కని మిగతా ముగ్గురు మంత్రులకు చెందిన సేమ్ సామాజిక వర్గం నుంచి ఇతర నేతలకు అవకాశం కల్పించడంలో వ్యూహం ఏమై ఉంటుందనే చర్చ జరుగుతోంది.మంత్రి జూపల్లి సామాజికవర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్ రావుకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సామాజికవర్గానికి చెందిన సుదర్శన్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావు సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ్ కుమార్‌కు ఛాన్స్ దక్కింది. ఇలా వీరికి ఛాన్స్ ఇవ్వడంలో మతలబు ఏంటనేది హాట్ టాపిక్‌గా మారింది. ప్రేమ్‌సాగర్ రావు, సుదర్శన్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. జెట్టి కుసుమ్ మాత్రం ఏ సభలో కూడా ప్రాతినిధ్యం లేదు. అయితే మంత్రి తుమ్మల పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొనరు కాబట్టి ఆ ప్లేస్‌లో సీనియర్ నేత జెట్టికి అవకాశం ఇచ్చారనే టాక్ ఉంది.పీఏసీలో మంత్రులకు చోటు కల్పించకపోవడం ఒక చర్చ అయితే.. రాజ్యాంగ బద్ద పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల్లో నియమించడంపై చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న సిరిసిల్ల రాజయ్య, రైతు కమిషన్ మెంబర్‌గా ఉన్న రాములు నాయక్‌కు పీఏసీలో చోటు కల్పించడం చర్చకు దారి తీసింది. రాజ్యాంగ బద్ద పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలను పార్టీ కమిటీల్లోకి తీసుకోవడం ఏంటన్నది కాంగ్రెస్ నేతలకే అర్థం కావటం లేదట. అయితే పీఏసీ కమిటీ లిస్ట్‌లో ఎవరికి చోటు కల్పించారో.. ఎవరు ఎంపిక చేశారో కూడా పీసీసీ చీఫ్‌తో సహా ఎవరికి తెలియదట. అధిష్టానం డైరెక్టుగా లిస్ట్ ఇచ్చినట్లు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల విషయంలో కూడా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సంపత్ కుమార్, బలరాం నాయక్, రోహిణ్ రెడ్డి, ఫహీం ఖురేషిల పేర్లు దాదాపు ఖరారైనట్లు చర్చ జరుగుతోంది. ఈ కమిటీ విషయంలో స్పష్టత రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ల పోస్టులను భర్తీ చేస్తారట. ఒక్క పీఏసీ కమిటీ నియామకం రకరకాల చర్చలకు దారి తీస్తోంది. క్యాబినెట్ కూర్పు, వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకానికి అదొక ఇండికేషన్ అంటున్నాయి హస్తం పార్టీ వర్గాలు. క్యాబినెట్ కూర్పు జూన్ మొదటి వారంలో ఉండనున్న నేపథ్యంలో ..ఛాన్స్ దక్కే లక్కీ పర్సన్ పేర్ల విషయంలో ఒకటి, రెండు రోజుల్లో మరింత స్పష్టత రానుంది.

## సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి.

-మొదటిపేజీ తరువాయి

జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి–కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలి" అని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

## గోశాలల ఏర్పాటుకు కమిటీ..

-మొదటిపేజీ తరువాయి

సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కవిత వ్యవహారం.. అదంతా ఫ్యామిలీ డ్రామా

-మొదటిపేజీ తరువాయి

అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుంది " అని బండి సంజయ్ అన్నారు.

## అద్భుతమైన 'ఆపరేషన్' నిర్వహించారు

-మొదటిపేజీ తరువాయి

భారత ఎయిర్‌ఫోర్స్ విజయం పట్ల మేము గర్విస్తున్నామని, ఇదొక అద్భుతమైన ఆపరేషన్ అని ఉత్తమ్ కొనియాడారు. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం భారత్ ఎయిర్‌ఫోర్స్ సాధించిన విజయమన్నారు. ఫైటర్ విమానాలు, ఆయుధాల సప్లయ్ ఆలస్యం అవుతున్నాయని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కల్గిస్తోందన్నారు. చైనా, పాకిస్తాన్‌లతో ముప్పు నేపథ్యంలో భారత భద్రతను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తేలికపాటి యుద్ధ విమానాల సప్లై అంశం కూడా ఆలస్యం అవుతుందని, అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రానికి సూచించారు. ఆపరేషన్ , ఆర్ అండ్ డి(రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) విభాగాలలోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని ఉత్తమ్ పేర్కొన్నారు.

## కవిత వెనుక మాస్టర్ మైండ్ ఎవరు...

**హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెనక ఎవరున్నారు? ఆమె సొంత నిర్ణయాలే వెనక ఉండి ఎవరైనా నడిపిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కవిత సోదరుడిపైనే తిరుగుబాటు చేసేంత పరిస్థితి ఎందుకొచ్చిందన్న దానిపై బీఆర్ఎస్ నేతలు ఆరా తీస్తున్నారు. కవిత వెనక ఏ పార్టీ నేతలు అయినా ఉన్నారా?



లేక తమ పార్టీలో ఉన్న నేతలే బ్యాక్ ఉండి ప్రోత్సహిస్తున్నారన్న సందేహం అందరిలోనూ కలుగుతుంది. బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత కేటీఆర్ లీడర్ అన్నది అందరికీ దాదాపు రెండేళ్ల క్రితమే క్లారిటీ వచ్చింది. అయితే ఇప్పుడు కవిత బరస్ట్ అవ్వడానికి కారణాలు ఏంటన్న దానిపైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడానికి వచ్చినప్పుడు కూడా కేటీఆర్ కవిత ఇంటికి వెళ్లారు. అక్కడే ఉండి ఈడీ అధికారులతో వాగ్వాదానికి కూడా దిగారు. ఇక కవిత తీహార్ జైలులో ఉన్న సమయంలో అనేక సార్లు ఢిల్లీ వెళ్లి కలసి వచ్చారు. న్యాయవాదులతోనూ బెయిల్ కోసం కేటీఆర్ హస్తినకు బయలుదేరి వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు కూడా కేటీఆర్ అక్కడే ఉండి ఇంటికి తీసుకు వచ్చారు. ఇంత బాగా ఉన్న అన్నా చెల్లెళ్ల అనుబంధానికి గండి ఎక్కడ పడిందన్న దానిపైనే అందరికీ సందేహాలు తలెత్తుతున్నాయి. తీహార్ జైలులో ఉన్నప్పుడే బీజేపీలో విలీనం చేయాలన్న ప్రతిపాదన వచ్చిందని, దానిని వ్యతిరేకించానని కవిత చెప్పే విషయం కూడా నమ్మశక్యంగా లేదంటున్నారు. కేసీఆర్ ఉద్యమ పార్టీగా పెట్టి తర్వాత దానిని జాతీయ పార్టీగా మార్చింది విలీనం చేయడానికి కాదు గదా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. బీజేపీలో విలీనం చేస్తే కేసీఆర్ కు వచ్చే ప్రయోజనం ఏంటో అర్థం కూడా కావడం లేదు. బీజేపీలో ఒక నాయకుడిగానే మారతారు. మహా అయితే కేంద్రంలో మంత్రిపదవి దక్కుతుంది. రాష్ట్రం వారి చేతుల్లోకి పెట్టడానికి ఏ ప్రాంతీయ పార్టీ నేత అయినా ఎందుకు మొగ్గు చూపుతారన్న అనుమానం అందరిలోనూ కలుగుతుంది. అందులోనూ బీఆర్ఎస్ కు క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉంది. ఓటు బ్యాంకు ఉంది. అంతకు మించి కేసీఆర్ అనే శక్తి ఉంది. వీటన్నింటినీ కాదని కమలం పార్టీలో కలిపేయడానికి కేసీఆర్ ఏం రాజకీయ అనుభవం లేని నేత కాదు గదా? అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకడం లేదు. కవిత తాను బయటకు వెళ్లడానికి ఈ సాకు చెబుతున్నారన్న అభిప్రాయం కూడా కార్యకర్తల్లో ఏర్పడింది. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఇది కేవలం రాజకీయ పదవుల కోసం కాదని, ఆస్తి విషయాలుకూడా అయి ఉండవచ్చన్న సందేహాలు అందరిలోనూ కలుగుతున్నాయి. అయితే ఆ విషయం బయటకు చెప్పకుండా ఇలా బీజేపీలో విలీనం చేస్తారని బురద జల్లి బయటకు వెళ్లిపోవడానికి కవిత ఏమైనా ప్లాన్ వేశారా? అన్న అనుమానం అయితే అందరిలోనూ కలుగుతుంది. కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగి కవితతో మాట్లాడితే ఇవన్నీ సమసిపోతాయని అంటున్నప్పటికీ కవిత చేసిన వ్యాఖ్యలు మాత్రం అన్నా చెల్లెళ్ల మధ్య గ్యాప్ మాత్రం కంటిన్యూ అవుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.